తీన్మార్
తెలుగు దినపత్రిక

## అదానీ బాగోతంపై నోరు విప్పరేం !

మోడీ అంటే అదానీ – అదానీ అంటే మోడీ అన్న వాతావరణం దేశంలో ఉన్నమాట వాస్తవం. మోడీ సర్కార్ విధానాలను విమర్శించటం దేశద్రోహం అని చిత్రించినట్లుగానే ఇప్పుడు అదానీ కంపెనీ గురించి ఏదైనా ప్రతికూల అంశాలను చెబితే దాన్ని కూడా దేశద్రోహం అనే స్థితికి వెళ్లారు. మన వారు ధనికులు కావటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని నిందిస్తున్నారు. అదానీ కంపెనీ ఆర్థిక విభాగ అధిపతి జగుషిందర్ సింగ్ మరో అడుగుకు ముందుకేసి హిండెన్ బర్గ్ నివేదికను బ్రిటీష్ వారి జలియన్‌వాలాబాగ్ మారణకాండతో పోల్చారు. "విదేశీయులు చెప్పింది నమ్ముతారు తప్ప భారతీయులు చెప్పింది నమ్మరు " అదానీ షేర్ల కుంభకోణాన్ని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ బట్టబయలు చేయడంపై స్వయం ప్రకటిత " దేశభక్తులు వీరావేశంతో అన్నమాటలివి. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో ప్రకటించిన భరోసా, రాయితీల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయటంతో 2022లో ప్రపంచ స్టాక్‌మార్కెట్లో మన వాటాల విలువ 3.6శాతం పెరిగింది. ఇది ఎవరో విదేశీయులో మరొకరో చెప్పిన మాటలను బట్టి కాదు పక్కా భారతీయులు చెప్పిందాన్ని నమ్మబట్టే. కానీ తాజాగా ఒక విదేశీ కంపెనీ చెప్పిన అంశాలతో స్టాక్ మార్కెట్‌లో ఆ షేర్ల విలువ ఒక్కసారిగా 3.1శాతం (3.2లక్షల కోట్ల డాలర్లు) తగ్గింది. అబ్బే, అక్రమాలేం జరగలేదని పక్కా భారతీయుడు అదానీ జాతీయ జెండాను ఎగురవేసి 413 పేజీల వివరణ ఇచ్చినా మార్కెట్లో అతని కంపెనీల షేర్ల పతనం ఆగలేదు. గుజరాత్ మారణకాండ విషయంలోనూ అంతే. ఈ కుహనా దేశభక్తులు చెప్పినదాన్ని జనం విశ్వసించడం లేదు, బిబిసి చెప్పినదాన్ని విశ్వసిస్తున్నారు. నాడు జరిగిన ఉదంతాలపై బ్రిటీష్ రాయబారి తమ దేశానికి నివేదించిన అంశాలను బిబిసి వెల్లడించింది. విశ్వహిందూపరిషత్ వంటి సంస్థల పాత్ర గురించి అది తెలియజేసింది. చేతిలో అధికారం ఉంది కదా అని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో ఆ డాక్యుమెంటరీని కనిపించకుండా చేసింది. అయినా, అవి బయటకు తన్నుకొస్తూనే ఉన్నాయి. ప్రపంచంలోని పలు దేశాలు, చివరికి మన దేశానికి సంబంధించి అనేక అంశాల మీద సమాచారం కోసం బిబిసి రేడియో మీదనే ఆధారపడిన రోజులు దేశంలో ఉన్నాయి. 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటన అనేక మంది ముందుగా దాని ద్వారానే తెలుసుకున్నారు. మన ప్రభుత్వ, ప్రయివేటు మీడియా సంస్థలు పాలకులకు బాకాలుగా మారిన స్థితిలో నిజాల కోసం పరితపించిన జనాలు విదేశీ మీడియా కోసం ఎదురు చూస్తున్నారు.. మన దూరదర్శన్ కన్నా బిబిసి అనేక రెట్లు విశ్వసనీయమైనదని ఓ ఎన్నికల ప్రచార సభలో సాక్షాత్తు మోడీయే అన్న విషయం మరచిపోరాదు.మోడీ అంటే అదానీ – అదానీ అంటే మోడీ అన్న వాతావరణం దేశంలో ఉన్నమాట వాస్తవం. మోడీ సర్కార్ విధానాలను విమర్శించటం దేశద్రోహం అని చిత్రించినట్లుగానే ఇప్పుడు అదానీ కంపెనీ గురించి ఏదైనా ప్రతికూల అంశాలను చెబితే దాన్ని కూడా దేశద్రోహం అనే స్థితికి వెళ్లారు. మన వారు ధనికులు కావటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని నిందిస్తున్నారు. అదానీ కంపెనీ ఆర్థిక విభాగ అధిపతి జగుషిందర్ సింగ్ మరో అడుగుకు ముందుకేసి హిండెన్ బర్గ్ నివేదికను బ్రిటీష్ వారి జలియన్‌వాలాబాగ్ మారణకాండతో పోల్చారు. దేశం మీద, దాని సంస్థల మీద పథకం ప్రకారం జరిపిన దాడి అన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైంది. తరువాత స్టాక్ మార్కెట్లో అదానీ కంపెనీల వాటా ధరల పతనానికి దారితీసింది. రాచపీనుగ ఒంటరిగా పోదన్నట్లు అదానీ షేర్ల పతనం మిగతా కంపెనీల షేర్ల పైనా పడింది. కొన్ని లక్షల కోట్ల మేరకు వాటాదార్ల సంపద ఆవిరైంది. సోమవారం నాడు రాయిటర్ వార్తా సంస్థ ఇచ్చిన కథనం మేరకు 65బిలియన్ డాలర్ల సంపద హరీమంది. ప్రతి పైసాకు జవాబుదారీగా ఉంటానని చెప్పిన చౌకీదార్ ప్రధాని నరేంద్రమోడీ ఇంతవరకు దీని మీద ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇంత పెద్ద కుంభకోణం మీద జనాలకు ఏదో ఒకటి చెప్పాలా లేదా ? నిజంగా అదానీ కంపెనీల నిజాయితీ మీద అంత నమ్మకం ఉంటే అవి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ప్రకటించి అనుమానాలకు తెరదించాలి, మోడీ మౌనానికి అర్థం ఏమిటి ?మన్మోహన్ సింగ్‌ను మౌన ముని అంటూ ఎద్దేవా చేసిన వారు మోడీ మూగనోముపై మాట్లాడరేం ? 2014లో అదానీ సంపదల విలువ 8 బిలియన్ డాలర్లు కాగా 2022లో అది 137బి.డాలర్లకు (1,600శాతం) పెరిగింది. ఈ వాస్తవాన్ని కాదనగలరా ? మిగతా కంపెనీలకు లేని ఈ అసాధారణ పెరుగుదల అదానీకి ఎలా వచ్చింది ? ఏదైనా మంత్రదండం ఉందా ? వందల సంవత్సరాలుగా పారిశ్రామికవేత్తలుగా ఉన్న టాటా, బిర్లా, తరువాత వచ్చిన అంబానీ కంపెనీలకు రాని లాభాలు అదానీకి ఎలా వచ్చినట్లు ? క్రోనీ కేపిటలిజానికి ఇదొక నిలువెత్తు సాక్ష్యం.హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాల్లో అదానీ గ్రూపు రుణాల గురించి మాత్రమే కాదు అదొకటి మాత్రమే. పన్ను స్వర్గాలతో సంబంధాలు పెట్టుకొని ఎగవేసినట్లు కూడా ఆరోపించింది. రుణ ఎగవేతదార్ల జాబితాలో అదానీ ఉన్నట్లు ఎవరూ చెప్పటం లేదు, అలాంటి ప్రమాదం ఉందని మాత్రమే అంటున్నారు.2015లోనే క్రెడిట్ సూసీ తన నివేదికలో తీవ్ర రుణ వత్తిడిని ఎదుర్కొంటున్న పది సంస్థలలో అదానీ గ్రూపు ఒకటని పేర్కొన్నది. తాజాగా అమ్మకానికి పెట్టిన ఎఫ్‌పిఓ వాటాలతో వచ్చిన సొమ్మును కొత్త పెట్టుబడి కోసం గాక ఇప్పటికే ఉన్న కంపెనీల అప్పులు తీర్చేందుకు అన్నది తెలిసిందే. బమ్మిని తిమ్మిని చేసి లేని విలువను సృష్టించి మోసానికి పాల్పడిన సత్యం కంపెనీ మాదిరి అదానీ చేసినట్లు చెప్పింది, దాని గురించి చెప్పకుండా రుణాల చుట్టూ తిప్పుతున్నారు. ఎల్‌ఐసి పెట్టిన పెట్టుబడుల కంటే ఇప్పటికీ విలువ ఎక్కువే ఉన్నదని, నష్టం లేదు కదా అని లెక్కలు చెబుతూ పక్కదారి పట్టించేందుకు చూస్తున్నారు. ఎల్‌ఐసి కొనుగోలు చేసిందంటే కంపెనీ విశ్వసనీయత కలిగినదని మదుపుదార్లు విశ్వసిస్తారు. అందుకోసమే కేంద్ర ప్రభుత్వ పెద్దలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించి ఉంటారన్నది ఒక అభిప్రాయం. అదానీ కంపెనీలకు ఎస్‌బిఐ రుణాలు ఇవ్వటం, ఎల్‌ఐసి పెద్ద మొత్తంలో వాటాలు కొనటం వెనుక బిజెపి పెద్దల హస్తం ఉందన్న విమర్శలున్నాయి. అసలు వీరి సమస్య ఏమిటి ? ఆ పని చేస్తే నరేంద్రమోడీకి ఎవరు అడ్డుపడ్డారు ? ఇడి, సిబిఐలను అలాంటి అక్రమాల నిగ్గుతేల్చేందుకు పంపండి. అధికారానికి వచ్చి తొమ్మిదేళ్లు,అరిగిపోయిన రికార్డులను ఎన్ని సంవత్సరాలు ఇంకా వినిపిస్తారు? హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలకు అదానీ కంపెనీ 413 పేజీలతో సుదీర్ఘ వివరణ ఇచ్చింది.అసలు అంశాలను పక్కన పెట్టిందని, జాతీయతజెండాను కప్పి అక్రమాలను కనపడకుండా చేసేందుకు పూనుకున్నదని హిండెన్‌బర్గ్ స్పందించింది.

# ఆదరించండి.....అభివృద్ధి చేస్తా

- రైతుల చిరకాల కోరిక ధర్మారెడ్డిపల్లి కాలువ
- పూర్తి చేసి మీ చెరువులకు నీరందిస్తాం
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): ఆదరించండి అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండలం, బోగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తూ గ్రామపంచాయతీ ఆవరణంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఈ ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పనులు ప్రారంభించిన ధర్మారెడ్డి పల్లి కాలువ నేటికి పూర్తి కాలేదని, చిరుమర్తి లింగయ్య నిర్లక్ష్యానికి నిదర్శనమని, వీళ్ళ పాలనలో యువత పెడదారి పడుతుందని, గ్రామాలలో స్వేచ్ఛ లేకుండా పోతుందని బెదిరింపులు కేసుల పాలు చేస్తున్నారని ప్రజలందరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకు వేస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, ధర్మారెడ్డి పల్లి కాలువ పూర్తి చేసి మీ చెరువులోకి మీరు మళ్ళి ఇస్తామని, రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పెన్షన్లు ఆపుతారని అపోహలు



టిఆర్ఎస్ పార్టీ వాళ్లు సృష్టిస్తున్నారని, ఎవరు కూడా వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతామని, ప్రతి ఆడపిల్లకు పెళ్లి కానుకగా లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తుందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కూనూరిసాయి కుమార్ గౌడ్, నల్ల వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంపీటీసీలు పూస బాలమణి బాల నరసింహ, మాధూరి జ్యోతి రామచంద్రన్, ఎండి రేహన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరిగి మల్లారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి, నాయకులు మందడి ఉదయ్ రెడ్డి, పున్న జగన్ మోహన్, పూస బాల కిసన్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్,



వనం చంద్రశేఖర్, పున్న రమేష్, ఆకవరపు మధుబాబు, బత్తుల కృష్ణ గౌడ్, జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, మద్దెపూరి ఐలయ్య, కూనూరి గోపాల్, గంపల రామచంద్ర రెడ్డి, గోగు హరి ప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, రాపోలు బలరాం, గోగు కిష్టయ్య, జెల్లా శీను, ఎండి మోహినుద్దీన్, కడారి పాపయ్య, బద్దుల మహేష్, నేరటి సురేష్, ఎండి ఇమామ్, కనకు సత్తయ్య, మల్లేశం, గోగు సూరి, గోగు మల్లేశం, అటో లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన దేవరకద్ర బాలన్న

- రాజకీయ జీవితంలో వార్డు మెంబర్ ఎంపీటీసీ గా కార్పొరేటర్ స్థాయికి ఎదిగిన బాలన్న
- మచ్చలేని నాయకుడు బిజెపి దేవరకద్ర బాలన్న
- గత 26 సంవత్సరాలుగా బీజేపీ పార్టీలో
- వివిధ భాధ్యతలు నిర్వహించిన అధిష్టానం బి ఫారం ఇస్తుందని ఆశిస్తున్నాను
- బిజెపి దేవరకద్ర బాలన్న

దేవరకద్ర ప్రతినిధి, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): అశేష జన సందోహం మధ్య దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవరకద్ర బాలన్న గురువారం 10వ తేదీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ప్రాంగణంలో పూజలు నిర్వహించిన అనంతరం సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, రాష్ట్ర సగర మాజీ అధ్యక్షులు బంగారి నర్సింహ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సతీష్ సగర, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి స్రవంతి సగర కలిసి భారీ ర్యాలీగా దేవరకద్ర చేరుకున్నారు. అనంతరం బీజేపీ మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, అడ్డకల్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు బుచ్చన్న




యాదవ్, తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం కార్యదర్శి మహేందర్ సాగర్ అధ్వర్యంలో దేవరకద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ గత 26 సంవత్సరాల క్రితం బీజేపీతో మొదలైన నా రాజకీయ ప్రస్థానంలో నేటి వరకు ఎలాంటి మచ్చలేకుంట, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పార్టీ అదేశాల మేరకు ఎలాంటి భాధ్యతలు అప్పగించిన నిర్వహించాన్నని తెలిపారు. రాజకీయ జీవితంలో వార్డు మెంబరుగా గెలిచి, ఎంపీటీసీ గా పోటీచేసి నేడు కార్పొరేటర్ స్థాయికి ఎదిగిన అని అన్నారు. అర్ఎస్ఎస్ మరియు దాని అనుబంధ విభాగాల్లో అనేక సంవత్సరాలు పూర్తి స్థాయి కార్యకర్తగా ఉండి, బీజేపీ బూత్ స్థాయి కార్యకర్త నుండి నేడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా నా ప్రయాణం కొనసాగిందని కోరారు. బిసి కులాల బిడ్డగా, ఈ నియోజకవర్గం పరిధిలో అత్యధికంగా 40వేలకు పైచిలుకు జనాభా కలిగిన సగర



(ఉప్పర) సామాజిక వర్గానికి చెందిన నేను,ఎలాంటి నేర చరిత్ర లేకుండా, ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి కావలసిన అన్ని అర్హతలు కలిగినవాన్ని, బీజేపీ అధిష్టానం నిర్వహించిన సర్వేలలో అగ్రగామిగా ఉన్నటువంటి నన్ను, నిన్నటి వరకు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిగ ణించింది, కానీ అధిష్ఠాన నాయకులు నిన్న అర్థరాత్రి వేరే పార్టీ నుండి వచ్చిన, ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తి పేరును బీజేపీ ఎమ్మెల్యేగా ప్రస్తావించిందని ఆరోపణలు చేశారు. బీజేపీ పార్టీ ఇంకా సిద్ధాంతాలను కట్టుబడి ఉన్నారని ఆశిస్తూ,ఈ నియోజక వర్గంలో 62% ఉన్న బిసి బిడ్డగా నన్ను ఆశీర్వదించి, పార్టీ బి.ఫారం అందిస్తుం దని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పిల్లి సూర్య నారాయణ, దేవన్న సాగర్, అంజన్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతి, శ్రీకాంత్ ముదిరాజ్, సతీష్, మహేష్ బోయ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సగరసంఘం రాష్ట్ర, వివిధ జిల్లాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాకు అడ్డుకట్ట



మెదక్: ప్రభుత్వ అనుమతి ఉందని ఓ గుత్తేదారు హల్దీ వాగు నుంచి ఇసుకను ఇష్టారీతిన తరలించడంతో మండల పరిధి జానకంపల్లి, సంగాయిగూడ తండా గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి ఇసుక తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను అడిగితే స్పందించలేదని, గుత్తేదారులకు ఇష్టారీతిన అనుమతులు ఇవ్వడంతో అగ్రహం వ్యక్తం చేశారు. కొంగోడు – మంబోజిపల్లి మార్గంలో రాస్తారోకో చేసి సదరు కాంట్రాక్టర్ లారీలను నిలిపి వేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ.. సామాన్యులకు అనుమతి ఇవ్వని అధికారులు, ప్రభుత్వ పనుల పేరుతో గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా తరలించి, అమ్ముకుంటున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఠాణా ఏఎస్ఐ వెంకటయ్య సిబ్బందితో అక్కడికి వెళ్లి మాట్లాడారు. ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలున్నా, వాహనాలను అడ్డుకోవడం చట్ట విరుద్ధమని గ్రామస్థులకు నచ్చజెప్పారు. వారు ససేమిరా అనడంతో వాగ్వాదం జరిగింది. చివరకు గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## త్వరలోనే రైల్వే లైన్‌కు భూసేకరణ పూర్తి

సిరిసిల్ల: కొత్తపల్లి–మనోహరబాద్‌కు సంబంధించిన రైల్వే లైన్‌కు పెండింగ్ భూసేకరణను జిల్లాలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖకు చెందిన పరిశ్రమల పాలసీ ప్రోత్సాహక విభాగం ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశంలోని అన్ని జిల్లాల్లో పురోగతిలో ఉన్న రోడ్లు, రైల్వేలైన్లకు భూసేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కొత్తపల్లి– మనోహరబాద్ రైల్వేలైన్‌కు భూ సేకరణకు సంబంధించిన పూర్తయిందని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఇప్పటి వరకు తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామం వరకు భూ సేకరణ పూర్తయిందన్నారు. దీనిని రైల్వేశాఖకు అప్పగించినట్లు చెప్పారు. వేముల వాడ–నాంపల్లిలో భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న భూ సేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో ఇన్‌ఛార్జి డీఆర్వో శ్రీనివాస్‌రావు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఉపేందర్‌రావు, పర్యవేక్షకులు రమేశ్ పాల్గొన్నారు.

## నకిరేకల్ కాంగ్రెస్ పార్టీకి షాక్



- పార్టీకి రాజీనామా చేసిన నలగాటి ప్రసన్న రాజ్, అనుచరులు
- టికెట్ ఆశించిన భంగపడ్డ ప్రసన్న
- కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక

నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ టికెట్ ఆశించిన భంగపడ్డ నలగాటి ప్రసన్న రాజ్ తన అనుచరులతో కలసి పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితో పాటు రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నార్కట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిబిఆర్ యువసేన తరఫున రెండవసారి 23 కిలోమీటర్ల పరుగు

- కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టాలని, నీళ్ల నిరంజన్ రెడ్డి మరల ఎమ్మెల్యే కావాలి
- అభిమాని సొప్పరి ప్రకాష్



వనపర్తి టౌన్, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, మరియు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరల భారీ మెజార్టీతో విజయం సాధించాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిమాని సొప్పరి ప్రకాష్ రేపు ఉదయం 6 గంటలకు మిట్ట హనుమాన్ దేవాలయం నుంచి రాజనగరం వరకు రెండవసారి 23 కిలోమీటర్ల పరుగు కార్యక్రమం ప్రారంభించబోతున్నారు. కావున ఈ కార్యక్రమానికి పెబ్బేరు పట్టణ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొని విజయవంతం చేయాలని సొప్పరి ప్రకాష్ కోరారు.

## డోలా రోహనమ్ పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



- గౌని బుచ్చారెడ్డి

వనపర్తి టౌన్, నవంబర్ 10 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు పురపాలక పట్టణంలో 4 వ వార్డు ఉపాధ్యక్షులు గొడుగు శాంతన్న మనవరాలి డోలా రోహనమ్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, వారితో పాటు ముఖ్య నాయకులు జిబిఆర్ యువసేన యువకులు పాల్గొన్నార.

## మద్యం స్వాధీనం...కేసులు నమోదు



ఆలేర్ టౌన్, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గం లోని ఐదు మండలాలలో ఇప్పటివరకు 112 కేసులు నమోదు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ టి. దీపిక తెలిపారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న వాటికి సంబంధించిన వివరాలు శుక్రవారం వెల్లడించారు. 190 లీటర్ల మద్య, 142 లీటర్ల బీర్లు, 32 మందిని అదుపులోకి తీసుకోగా రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి మద్యం విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం అమ్ముతున్న, నిల్వ ఉంచినట్లయితే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వనపర్తిలో రామరాజ్యం రావాలంటే మేఘారెడ్డి రావాలి

**- మాజీ మంత్రి చిన్నారెడ్డి**
**- నామినేషన్ దాఖలు చేసిన మేఘా రెడ్డి**





పెబ్బేరు, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శుక్రవారం తూడి మేఘారెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతి రావుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా మెగారెడ్డి గణపురం మండలంలోని గట్టుకడి పల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల భారీ బైక్ ర్యాలీ మధ్య కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేనారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ లతో కలిసి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో బొందపెట్టడం ఖాయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల ఆశీస్సులతో వనపర్తిలో గెలువబోతున్నామన్నారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోతోందన్నారు. కబ్జాల మంత్రిని ఓడగొట్టాలని వనపర్తిలో రావణరాజ్యం పోయి రామరాజ్యం రావాలని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టిన ఘనత నిరంజన్ రెడ్డికే దక్కిందని చిన్నారెడ్డి అన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ వినిత సాహు ఐపీఎస్

రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ వినిత సాహు ఐపీఎస్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పుష్పగుచం తో ఆహ్వానించి కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాల గురించి వివరించారు. మరియు జిల్లా కార్యాలయంలో ఉన్న పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ని కంట్రోల్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాల గురించి అబ్జర్వర్ కి వివరించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించ డానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో పట్టణాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ గురించి అబ్జర్వర్ మరియు జిల్లా ఎస్పీ గారు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అబ్సర్వర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు యువతి, యువకులకు విజ్ఞప్తిచేస్తూ, ఫ్రీ అండ్ ఫెయిర్ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికలకు సంబంధించిన



ఏ పార్టీ అయిన ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రభావితం చెయ్యడం చట్ట విరుద్ధం అని ఇంకా ఎన్నికల నియమావళి గురించి ఏమైనా ఉల్లంఘనలు జరుగుతే వెంటనే సమాచారాన్ని తెలియజేయాలని అనుకునేవారు పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ వినిత సాహు ఐపీఎస్ సెల్ నెంబర్ 8121258835 కి సమాచారం అందించాలని సూచించారు.

# నా పాలేరులో కొట్లాటలు లేని గ్రామాలు ఉండాలని కోరుకుంటాను

**- కందాళ**








పాలేరు ప్రతినిధి, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా తెల్దారుపల్లి గ్రామానికి వచ్చిన నాకు మీరు చూపించిన ప్రేమకు, అభిమానాన్నికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి కెసిఆర్ ప్రభుత్వం ఏవిధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తుందో మీరే చూస్తున్నారు. వచ్చే వర్షాల కాలం లోపు తెల్దారుపల్లి గ్రామంలో ఒక మట్టి రోడ్డు కూడా లేకుండా చేస్తా, గల్లి గల్లి రోడ్లు వేపిస్తా,నా జనం,నా పాలేరు ప్రజలు కొట్లాటలు, పంచాయతీలు లేకుండా మంచి ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటాను అన్నారు. నా దగ్గర కి ఎవరు వచ్చిన ఏ పార్టీ, ఏ కులం అని అడగను ఏం కావాలని అడుగుతాను. మీరు ఇవన్నీ గమనించండి. మన నియోజకవర్గానికి సంబంధం లేని వాళ్ళు, మన ఊరికి రాని వాళ్ళు,మనల్ని ఎన్నాడు చూడని వాళ్ళు ఈరోజు ఏదో చేస్తామని డబ్బు మదంతో, అహంకారంతో ఎలక్షన్ సమయంలో తిరుగుతున్నారు. ఒక్కసారి మీరందరు ఆలోచించండి నిజంగా కందాళ ఉపేందర్ రెడ్డి మంచివాడు, ప్రజల కోసం మంచి చేస్తాడు అనుకుంటే ఈనెల 30 తేదీన కారు గుర్తు పై ఓటు వేసి నన్ను మరో సారి ఆశీర్వదించాలని కోరారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి

**- నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ**
**- జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి**
**- కేసిఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామరక్ష**
**- ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి**









యాచారం, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): సీఎం కెసిఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలోని నందిశ్వ రాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, ఎంపిటిసి రజిత రాజు నాయక్, బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని జోరుగా ప్రారంభించి చౌదరపల్లి, అయ్యవారిగూడెం గ్రామాల్లో రోడ్ షోలతో పాటు ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే అని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి అని అన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేదలందరికీ సంక్షేమ పథకాలు పొందుపరచడం జరిగిందని, మళ్ళీ రానున్నది కెసిఆర్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తనను ఆదరించి, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో జెడ్పిటిసి చిన్నోల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, కార్యదర్శులు పాచ్చ బాష, పీఎస్సీఎస్ చైర్మన్ తోటరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బొల్లంపల్లి వెంకటేష్, కొలం అనంత రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



ఆలేరు టౌన్, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఆలేరు నియోజక వర్గంలోని ఆలేరు పట్టణం, ఆలేరు మండలం శ్రీనివాసపురం ఉపసర్పంచ్, పటేల్ గూడెం పిక్క శ్రీను మాజీ ఎంపీటీసీ, గ్రామ మాజీఉప సర్పంచ్ లత రమేష్, బిఅరెస్ పార్టీ వార్డు మెంబర్ సురేష్, బొమ్మాల రామరం మండలం వాలు తాండ నుండి గుండాల మండలం అనంతరం, పెద్దపడి శాల వస్త్రా కొండూరు గ్రామ ల నుండి పెద్దఎత్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య భారీ మెజారిటీతో తో గెలిపిస్తామన్నారు. బీర్ల ఐలయ్య చేసిన సేవ కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను చూసి ఆకర్షితులై టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ లోకి చేరామని అన్నారు.

# కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని తమ కోడలు మంచిరెడ్డి మౌనిక రెడ్డి, కూతురు శీతల్ మహిళలతో కలిసి తన సొంత గ్రామం ఎలిమినేడు లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి దిశలో తన గ్రామాన్ని, తన నియోజకవర్గం ని తీర్చిదిద్దుతామని ఈసారి తప్పకుండా మంచి రెడ్డి కిషన్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆపద సమయంలో నియోజకవర్గ ప్రజలకు రైతులకు మహిళలకు గుర్తుకువచ్చే ఒకే ఒక్క పేరు మంచి రెడ్డి కిషన్ రెడ్డి అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే పేదల పార్టీ అని అన్నారు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి పై ప్రజల్లో మంచి స్పందన ఉందని అన్నారు. గ్రామ ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటువేసి మన ఊరి వ్యక్తి అయినటువంటి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో మహిళలు, తధితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావటం ఖాయం





నేరేడుచర్ల, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల టౌన్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆటోనగర్లో దాదాపుగా 50 కుటుంబాలు మరియు మాజీ ఎంపీటీసీ రూపావత్ కౌసల్య, బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల వాళ్ల కార్యకర్తలకి ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారు. పేదలకు సరైన న్యాయం జరగట్లేదని తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇచ్చినందుకు ఆమెకి కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి చింతమల్ల సైదులు, కౌన్సిలర్ నాగయ్య, కౌన్సిలర్ ప్రకాష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాయ్, సాదరంగా ఆటోనగర్ యూనియన్ మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీలోకి తదితరులు చేరారు.

# మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నామినేషన్

**- నాలుగు వందల మందితో బైక్ ర్యాలీ**





వనపర్తి టౌన్, నవంబర్ 10 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని గురువారం రోజు జరిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నామినేషన్ కార్యక్రమంలోని పెబ్బేరు మున్సిపాలిలో నుంచి నాలుగో వార్డ్ కు సంబంధించిన యువత 400 మంది బైక్ ర్యాలీలో పాల్గొని నిరంజన్ రెడ్డికి మద్దతుగా నామినేషన్ కార్యక్రమానికి విచ్చేశారు. నిరంజన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం లో 60 వేల జనసమూ తో వనపర్తి రోడ్లు గులాబీమయమయ్యాయి. నామినేషన్ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వ్యవసాయానికి చిహ్నమైన ఎద్దుల బండి పై వెళ్లి తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

# ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు

**- నామినేషన్ లో జన కోలాహలం**



నేరేడుచర్ల, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గం ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు నామినేషన్ వేశారు. అంతకు ముందు తన కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా నిర్వహించారు. పిల్లుట్ల రఘు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో 3 సంవత్సరాల నుంచి సామాజిక సేవలు విద్యా వైద్యం మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలకు తన ఓజోన్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఆర్థిక సాయం మరియు సేవా కార్యక్రమాలను యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో హైదరాబాదులో సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ యువకులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం నేను చేసిన సేవను గుర్తించి నేను బీసీ అభ్యర్థిని కావున మన నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న బీసీలు ఐక్యత రావాలి. మరియు అన్ని వర్గాల ప్రజలు నన్ను గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు నాయకులు ఓజోన్ ఫౌండేషన్ సభ్యులు, నియోజకవర్గ, మండలాల్లో గ్రామాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిర్లా ఐలయ్య గెలుపు కోరుతూ కొలనుపాకలో ప్రచారం



ఆలేరు టౌన్, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): ఆలేరు అసెంబ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ శుక్రవారం మండలంలోని కొలనుపాకలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి బిర్లా ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, నాయకులు చిరాబోయిన జగతయ్య, గడ్డం సిద్ధులు, బండవీర మల్లయ్య, చాడ రాజు, మాటూరు నర్సింలు, పోతు వినయ్, కాయితి సంతోష్ రెడ్డి, చాడ ప్రశాంత్ రెడ్డి, అన్వర్, తదితరులు

# ఆదరిస్తాం.. అండగా ఉంటాం

- గుమ్మడికాయతో దిష్టితీసి, హారతులు పట్టి ఆశీర్వదిస్తున్న ఆడబిడ్డలు
- మంచి చేశారు.. మళ్లీ గెలిపిస్తామని హామీ ఇస్తున్న ప్రజలు
- గడప గడపకూ సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం లో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 10(తీన్మార్ న్యూస్): వనపర్తి 5వ వార్డు ఇందిరాకాలనీ, 20వ వార్డు గాంధీనగర్ లలో ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రచారంలోని భాగంగా ప్రజలకు వివరిస్తున్న అంశాలు ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయను. ఒకసారి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వనపర్తిని రాష్ట్రంలోని అగ్రశ్రేణి నియోజకవర్గాల్లో నిలబెట్టాను. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూయిస్తాను. సాగునీరు, ఉన్నత విద్యాసంస్థలు తీసుకువచ్చాను వైద్యరంగాన్ని గణనీయంగా మెరుగుపరిచాను.ప్రతి గ్రామానికి, తండాకు రహదారులు తీసుకువచ్చాను. నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుతో లోఓల్టేజీ వంటి కరంటు సమస్యలు లేకుండా చేశాను. సాగునీటి రాకతో వనపర్తి సస్యశ్యామలం అయింది. కాంగ్రెస్ పార్టీవి కోతలు బీఆర్ఎస్ పార్టీవి చేతలు. నాలుగు దశాబ్దాలు అధికారం ఇస్తే తెలంగాణను అంధకారం లోకి నెట్టారు. తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష. అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించండి కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి అంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ సమన్వయ కర్త అరుణ్ ప్రకాష్, స్థానిక వార్డు కౌన్సిలర్లు శాంతి రమేష్ నాయక్,పాకనాటి కృష్ణయ్య, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, నందిమల్ల అశోక్, నాయకులు ప్రేమ్ కుమార్, కృష్ణ యాదవ్,బాలరాజు, గులాం ఖాదర్, రమేష్, గోపాల్, శరవంద, ఎర్ర శ్రీను, కొమ్ము లక్ష్మీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యత.. మూణ్ణాళ్ల ముచ్చట

సూళ్లూరుపేట :పర్యాటక రంగానికి నూతన శోభ తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులు కుమ్మరిస్తున్నాయి. ఈ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు ప్రారంభానికి ముందే మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితి పులికాట్ పక్షుల అభయారణ్యం అటకానితిప్పలో నెలకొంది. 2016లో కేంద్రం పులికాట్, నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం, వేనాడు, ఇరకం, ఉబ్బలమడుగు(వరదయ్యపాళెం) ప్రాంతాలను కలిపి కోస్టల్ టూరిజం సర్క్యూట్ కిందకు తీసుకొచ్చింది. అప్పట్లో ఈ ప్రాంతాల అభివృద్ధికి స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.21 కోట్ల మేర నిధులు కేటాయించారు. వివిధ పనులకు సంబంధించి టెండర్లు చేపట్టారు. ఇందులో పులికాట్ పరిధిలోని అటకానితిప్ప వద్ద ఉన్న పర్యావరణ విజ్ఞానకేంద్రంలో హోటల్, బోటు షికారుకు గుంత, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటవస్తువులు, బల్లలు, చిన్న చిన్న గుడిసెలు(పగోడ) నిర్మించేలా డిజైన్లు చేశారు. ఈ పనులను రూ.93 లక్షలతో చేపట్టారు. పనులు పూర్తయినట్లు దస్త్రాలు చెబుతున్నాయి. ఇవి ప్రారంభం కాక మునుపే కూలిపోతున్నాయి. అటకానితిప్ప పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో నిర్మించిన హోటల్ ఇంకా వినియోగంలోకి రాలేదు. కానీ అందులోని పైకప్పు సీలింగ్ కొన్నిచోట్ల ఊడిపోయి కిందపడ్డాయి. అలాగే పర్యాటకులు కూర్చొని కొద్దిసేపు సేద తీరేందుకు, ఏమైనా అల్పహారం



తినేందుకు వీలుగా చిన్న చిన్న గుడిసెలు(పగోడ) ఏర్పాటు చేశారు. వీటిల్లో కొన్నింటికి అపుడే పై కప్పు రంధ్రాలు పడ్డాయి. వర్షపు నీరంతా లోనికి వస్తుంది. ఇక్కడే ఉండే చిన్నపాటి చెరువు(నీటి గుంత)లో పర్యాటకుల కోసం బోటు షికారు ఏర్పాటు చేయాలని తలచారు. ఆ మేరకు దానిని ఆధునికీకరించారు. చుట్టూ రివిట్‌మెంట్ నిర్మించారు. అయితే ఈ రివిట్‌మెంటు నిబంధనల మేరకు చేయలేదు. దాంతో రాళ్లు ఊడి గుంతలో పడుతున్నాయి. కొన్నిచోట్ల గుంతలోనే పెద్ద రాళ్లను వదిలిపెట్టారు. ఇలాంటి కారణాలతో ఇది నేటికీ వినియోగం లోకి రాలేదు. ఇంకా స్వాధీనం చేసుకోలేదు: పులికాట్‌లోని అటకానితిప్పలో పర్యాటకుల కోసం వివిధ అభివృద్ధి పనులను పర్యాటకశాఖ ఆధ్వర్యాన చేపట్టారు. ఇందులో పలు నిర్మాణాలు నాణ్యతగా లేవు. కొన్ని అప్పుడే పాడవుతున్నాయి. వీటిని మేము ఇంకా స్వాధీనం చేసుకోలేదు. దీనిపై మా ఉన్నతాధికారులకు సైతం తెలియజేశాం.

# నాడు-నేడు అక్రమాలపై విచారణ

బత్తలపల్లి, : మండలంలోని వేల్పుమడుగు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలపై అధికారులువిచారణ చేపట్టారు. పాఠశాల కమిటీ ఖాతా నుంచి ఏకంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు డ్రా చేసినట్లు తేలింది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. దీంతో ఏఈ రమణయ్య, ఎంఈఓ చాముండేశ్వరి, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి నిఖిత పాఠశాల వద్దకు చేరుకున్నారు. నిధుల డ్రాకు సంబంధించి చెక్కులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు, సీఆర్పీ గోవిందరెడ్డి పేరుమీద రూ.20 వేలు డ్రా చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. పనులు చేసిన వారి పేరుమీద, సామగ్రి కోనుగోలు చేసిన వారి పేరుమీద మాత్రమే చెక్కులు ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా సెల్ఫ్, సీఆర్పీ పేరుతో నిధులు డ్రా చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు విచారణ కమిటీ తెలిపింది. నాడు-నేడు పనుల్లో అక్రమ వ్యవహారం బయటపడుతుందని ప్రధానోపాధ్యాయుడు దశమోహన రెడ్డి అప్రమత్తమ య్యారు. నిర్మాణ సామగ్రి తోలించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీంతో పాఠశాల వద్దకు రూ.లక్షకుపైగా



విలువచేసే కడ్డీలను చేర్చినట్లు పాఠశాల వర్గాల ద్వారా తెలిసింది. కంకర, రాళ్లు, ఇటుకలతో నిధులు డ్రా చేశారు. అప్పటికప్పుడు వాటిని తోలించడం సాధ్యాం కాలేదని తెలుస్తోంది. దీంతో ఆ మొత్తం నిధులకు సమాన విలువతో మొత్తం కడ్డీలను తోలించారని సమాచారం. ఒక సామగ్రి సంబంధించి నగదు డ్రాచేసి, మరొకటి తోలి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# మూడేళ్లుగా మాటలే



అనంతపురం :జిల్లా సర్వజన ఆస్పత్రిలో ప్రసవాలు అధికంగా జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి రోజుకు 20 మందికి పైగా గర్భిణులు ప్రసవం కోసం వస్తుంటారు. సిజేరియన చేయించుకున్నవారు వారం పాటు ఉండాల్సి వస్తుంది. సాధారణ ప్రసవం జరిగినా బాలింతలు రెండుమూడు రోజులు ఉండాల్సి వస్తుంది. కానీ వీరికి సరిపడా పడకలు లేవు. అందుకే రెండు మంచాలను దగ్గరకు జరిపి.. ముగ్గురు బాలింతలకు కేటాయిస్తున్నారు. రద్దీ మరింత ఎక్కువ ఉన్నప్పుడు ఒక్కో మంచంపై ఇద్దరు బాలింతలు ఉంటున్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మాతాశిశు సంరక్షణ విభాగాన్ని (ఎంసీహెచ బ్లాక్) నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రతిపాదన ఉంది. టీడీపీ హయాంలో ఎంసీహెచ బ్లాక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎంసీహెచతోపాటు ఇతర విభాగాల బ్లాక్‌ల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేశారు. జలవనరులశాఖ, ఆర్ అండ్ బీ కార్యాలయాలను ఖాళీ చేయించి, 8.3 ఎకరాల్లో ఎంసీహెచ, సర్జికల్ బ్లాక్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జలవనరుల శాఖ కార్యాలయాన్ని ఆగమేఘాలపై ఖాళీ చేయించారు. అక్కడ ఏడాది క్రితం సర్జికల్ బ్లాక్ పనులు మొదలుపెట్టారు. కానీ ఇప్పటికీ గుంతలకే పరిమితమైంది. మరోవైపు ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని ఖాళీ చేయించడం లేదు. దీని గురించిఎవరూ నోరుమెదపడం లేదు. అక్కడే ఎంసీహెచ బ్లాక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 'ఆర్ అండ్ బీ కార్యాలయాన్నే ఖాళీ చేయించలేదు.. ఇక పనులు మొదలు పెట్టేది ఎప్పుడు..?' అని జిల్లా ప్రజలు నిట్టూరుస్తున్నారు. తల్లీబిడ్డల కష్టాలు కొనసాగక తప్పదని అర్థమౌతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులలో చిత్తశుద్ధి లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని విమర్శలు వస్తున్నాయి.

# ఎమ్మెల్యే అభ్యర్థి టి.దయానంద్ నామినేషన్ విజయవంతం





వనపర్తి టౌన్, నవంబర్ 10 (తీన్మార్ న్యూస్): వనపర్తి నిరుద్యోగుల తరుపున టి. దయానంద్ నామినేషన్ పూర్తి చేశారు. తెలంగాణా రాష్ట్రము లో నిరుద్యోగ సమస్య అధికమైంది, నేడు విద్యార్థుల బలి దానాలతో తెలంగాణ తెచ్చుకుంటే ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారు. పొంతన లేని నోటిఫికేషన్ లు విఫలమైన పరీక్ష లతో టిఎస్పిఎస్సి నిరుద్యోగులను మోసం చేసింది.

గొర్లు, బర్లు, చేపపిల్లలు ఇచ్చి వ్యవసాయం చేసుకొండి రాష్ట్ర ప్రభుత్వం అంటున్నారు. ఈ ఎలక్షన్ తరువాత మీరు కూడా మాతో కలసి చెదురు. ఏ ప్రభుత్వం అదేనం ఎక్కినా విద్యా కు వైద్యానికి, ఉపాధి ప్రాధాన్యత ఇవ్వాలి. సంవత్సర ఉద్యోగ క్యాలెండరు రిలీస్ చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వా ని నిరుద్యోగుల గోస బాధ ఏంటో మీకు చూపిస్తారు. నిరుద్యోగులు గమనించగలరు మన ఇంటి లోని వారిని చేతన్య పరచండి వారికి అర్ధం అయే లా చెప్పే భాద్యత మనపై ఉంది. మద్యానికి, డబ్బులకు ప్రలోబాలకు లొంగ కుండా పార్టీలకు అతీతంగా నిరుద్యోగులు ముందుకు రావాలి.

రేపటి విద్యార్థుల భవిష్యత్ కూడా మనపై ఉందని మరచి పోవద్దు. చుట్టూ ఉన్న వారిలో వ్యక్తి గతంగా మార్పులు తీసుకొని రావాలి సూచించారు. కొల్లాపూర్ నిరుద్యోగ అభ్యర్థి గా నామినేషన్ వేసిన శిరీష కు కూడా మద్దత్తుగా ఉండాలి అని తెలిపారు.

# కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల కష్టాలు తీరేనా?

కాగజ్‌నగర్,:కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపుల విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్పీఎం నుంచి రావాల్సి ఆస్తిపన్ను సమస్య ఒక కొలిక్కి వచ్చింది. 2014లో మిల్లు మూతబడిన తర్వాత ఎస్పీఎం ఆస్తిపన్ను కట్టలేదు. 2018లో ఎస్పీఎం మిల్లును జేకే యాజమాన్యం టేకోవర్ చేసుకొని పునరుద్దరణ చేసింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు తమకు ఆస్తిపన్ను రూ.7కోట్ల మేర రావాల్సి ఉందని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా జేకే యాజమాన్యం తాము మిల్లును నూతనంగా పునరుద్ధరించామని, పాత బకాయిల కట్టలేమని హైకోర్టును ఆశ్రయించింది. ఇందులో కొంతమేర చెల్లించాలని కోర్టు సూచించటంతో పలు దఫాలుగా చెల్లిస్తామంది. ప్రతిఏటా రూ.87లక్షలు చెల్లించాలని కోర్టు పేర్కొంది. జేకే యాజమాన్యం తమ పరిధిలోకి వచ్చే క్వార్టర్లు, ఇతరత్రా వాటిపై కూడా ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారని జాయింట్ సర్వే చేయాలని నాలుగు నెలల క్రితం కలెక్టర్, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలను అందజేసింది. దీంతో గత నాలుగు నెలల నుంచి ఎస్పీఎం పరిధిలోకి వచ్చిన క్వార్టర్లు, ఖాళీ స్థలాలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త ఆస్తిపన్ను బిల్లును రివైజ్ చేశారు. దీంతో ఏటా రూ.56 లక్షలు, పాత బకాయిలు రూ.2.53 కోట్లు చెల్లించాలని మున్సిపాలిటీ వారు పేర్కొన్నారు. ఈ మేరకు మిల్లుకు తాజా లెక్కలతో కూడిన నోటీసులను అందజేశారు. ఈ లెక్క ప్రకారం ఎస్పీఎం యాజమా న్యం ఆస్తి పన్ను చెల్లిస్తే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీరే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం కాంట్రాక్టు కార్మికులు 141మంది పని చేస్తుండగా వీరికి నెల వారీగా




ఒక్కొక్కరికి రూ.12,000 జీతాలు ఇస్తున్నారు. ఇందులో ఈఎస్ఐ, పీఎఫ్ కోత రూ.1200 కట్ చేస్తున్నారు. కానీ జీతాల్లో కోత విధించిన డబ్బులు గత ఐదేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ కార్పొరేషన్‌లకు అధికారులు చెల్లించటం లేదు. అధికారిక లెక్కల ప్రకారం ఈ బకాయిలు రూ.90 లక్షల మేర ఉన్నాయి. ఈ బకాయిలు చెల్లిస్తేనే ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అత్యవసరముంటే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. పెండింగ్ బకాయిల విషయంలో ఉన్నతాధికారులకు పూర్తి స్థాయి నివేదికలను పంపించాం. ఎస్పీఎం ఆస్తి పన్ను సమస్య కూడా కొలిక్కి వచ్చింది. త్వరలోనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

# అమ్మఒడిలోకి నగదు రాదేం..?



భువనగిరి : భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్‌కు చెందిన రజితకు జిల్లా కేంద్రాసుపత్రిలో ఆరు నెలల క్రితం ప్రసవమైంది. కేసీఆర్ కిట్‌ను అందజేశారు. నగదు ప్రోత్సాహకం కోసం వివరాలు అందజేసినా ఇప్పటి వరకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి అయిన బాలింతలకు ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా కేసీఆర్ కిట్, నగదును అందిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకొని అక్కడే ప్రసవిస్తే మగబిడ్డకు రూ 12 వేలు, ఆడబిడ్డకు రూ. 13 వేల నగదు అందిస్తున్నారు. జిల్లాలో 2021లో 1776 మందికి బ్యాంకుతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర కారణాలతో నగదు అందలేదు. 2022 సంవత్సరంలో కిట్లు అంది అన్ని ధ్రువపత్రాలు అందజేసినా 10,999 మంది నగదు విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు విడతల్లో ప్రభుత్వం ఆర్థిక సాయం గర్భిణులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గర్భం దాల్చినవారు సంబంధిత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల వద్ద రిజిస్టర్ చేసుకుని అయిదు నెలల లోపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేసుకోవాలి. గర్భిణులకు మొదటి విడుతగా రూ.3 వేలు ఖాతాలో జమవుతాయి. ఇలా నాలుగు విడుతలుగా ప్రసూతి అయ్యే వరకు మొత్తం నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. రెండు కాన్పు లకు మాత్రమే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కిట్, నగదు ప్రోత్సాహకం అందజేస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గతంలో పోల్చితే పెరిగాయి.

# భోజనం పెట్టాలంటే అప్పు చేయాల్సిందే.!




అనంత :మెస్ బిల్లులు రాక వసతి గృహాల సంక్షేమ అధికారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అనే పరిస్థితి ఏర్పడింది. ఏకంగా నెలల తరబడి బిల్లులు రాక పడరాని పాట్లు పడాల్సివస్తోంది. ఇతర శాఖల్లోని వసతిగృహాలకు కొంత వరకు బిల్లులు వస్తున్నా గిరిజన సంక్షేమ వార్డెన్ల పరిస్థితి దారుణంగా మారింది. ఓ అధికారి నిర్లక్ష్యం.. వారి పాలిట శాపంగా మారింది. ఏడు నెలలుగా ఇదే తీరు నెలకొంది. జిల్లాల విభజన సందర్భంగా చేసిన తప్పిదం ఇప్పటి దాకా వెంటాడుతూనే ఉంది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని గిరిజన సంక్షేమ వసతిగృహాలకు బడ్జెట్ లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇంతకుముందు గిరిజన సంక్షేమ వసతిగృహాలకు పెనుకొండ సహాయ సంక్షేమ అధికారి పరిధి ద్వారా బిల్లులు మంజూరు అయ్యేవి. జిల్లా విభజన తరువాత అక్కడి సహాయ సంక్షేమ శాఖ కార్యాలయం పుట్టపర్తికి మారింది. మరో ప్రాంతంలో డీడీఓ (డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసర్ )కోడ్ వస్తుందని అక్కడ ఉన్న అధికారి థంబ్ లేకుండా నిష్క్రమించారు. బడ్జెట్‌ను సైతం సరెండరు చేయడంతో విద్యార్థులకు అందాల్సిన నిధులు వెనక్కిపోయాయి. ఏకంగా రూ.81 లక్షలు రాలేదు. దీంతో ఉమ్మడి జిల్లా పరిధిలోని 20 గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వాటి పరిధిలో 3వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఇటీవలే అరకొరగా మూడు, నాలుగు విడతల్లో నిధులు వచ్చాయి. ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు బిల్లులు రావాల్సి ఉంది. వార్డెన్లు అప్పులు చేసి తిప్పలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో మెనూ ప్రకారం భోజనం పెట్టలేకపోతున్నారు. బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. కొన్ని ప్రాంతాలకు బడ్జెట్ తక్కువగా విడుదల చేస్తున్నారు. శ్రీసత్యసాయి, గుత్తి డివిజన్లను కొత్తగా ఏర్పాటు చేసి డీడీఓ కోడ్ రాకపోవడంతో బిల్లులు రావడం లేదు. అనంతపురం డివిజన్ పరిధిలో కళాశాల వసతి గృహాలకు నాలుగు నెలలుగా మెస్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లుకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రీమెట్రిక్ వసతిగృహాలకు రెండు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

# బల్దియాకు నాసిరకం చీపుర్లు సరఫరా

ఆదిలాబాద్ : బల్దియా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ పట్టణంలో వీధులు, రహదారులను ఊడ్చేందుకు కొనుగోలు చేసిన చీపుర్ల నాసిరకంగా ఉన్నాయి. బల్దియా అధికారులు చీపుర్ల కొనుగోలుకు రూ.5 లక్షలతో టెండరు పిలిచారు. వరంగల్‌కు చెందిన గుత్తేదారు టెండరు దక్కించుకుని నాసిరకంగా ఉన్న 15 వేల చీపుర్లను సరఫరా చేశారు. వాటిని వినియోగిస్తే త్వరగానే చెడిపోయేలా ఉండటంతో గమనించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్ కమిషనర్ ఎ.శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశంతో వాటిని వెనక్కి పంపించాలని నిర్ణయించారు. గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడగా వాటి స్థానంలో మన్నికైన చీపుర్లను పంపిస్తామని చెప్పారు. దీంతో గురువారం వాటిని లారీలో వెనక్కి పంపారు.

# కాలేయాన్ని కాపాడుకుందాం..

పండగ సంబరాల కని పల్లెటూర్లు వెళుతూ వెళుతూ నగర ప్రజలు ఒమిక్రాన్ వైరస్‌ను తీసుకువెళ్ళారు. పల్లె నుంచి పండగ ఆనందాలు అనుభవించి జ్ఞాపకాలు మోసుకొచ్చుకుంటూ, వాళ్ళకు వైరస్‌ను వదిలి వచ్చారు. పండుగ సంబరాలు మొదలైన ఈవారం రోజుల్లో వైరస్ బాధితులు జిల్లాల్లో ఎక్కువయ్యారు. ప్రతి ఇంటా తుమ్ములు, దగ్గులు, జ్వరాలే రాజ్యమేలుతున్నాయి. అది వైరస్సో, ఒమిక్రాన్ వైరస్సో అర్థం కాక ప్రజలం ఆర్‌టిపిసిఆర్ టెస్టుల వెంట పరిగెడుతున్నారు. కరోనా అని తేలినా స్వల్ప లక్షణాలుంటే హౌమ్ ఐసోలేషన్‌లోనే ఉండి జాగ్రత్తలు పాటించాలి. రెండు మూడు రోజుల్లో తగ్గకుండా శ్వాస పీల్చుకోవడం కష్టం అవుతున్నపుడు లేదా ఆక్సిజన్ శాతం తగ్గుతున్నపుడు వెంటనే హాస్పిటల్‌కు వెళ్ళాలి. పల్స్ ఆక్సీమీటర్‌తో ఆక్జిన్ శాతాన్ని పరీక్షించుకోవాలి. 92-96కు మధ్య రక్తంలో ఆక్సిజన్ శాతం ఉన్నట్లైతే వైద్యులను సంప్రదించాలి. నిమిషానికి 24 సార్ల కంటే ఎక్కువ శ్వాస పీల్చుకుంటున్నట్లైతే వ్యాధిలో సమస్య ఉన్నట్టే. వ్యాధి తీవ్రంగా ఉంటే స్టీరాయిడ్స్ ఇవ్వడం, రెమిడిసీవర్ ఇంజక్షన్లు ఇవ్వడం, ఆక్సిజన్ అందించడం జరుగుతుంది. అక్కడి వరకు తెచ్చుకోకుండా జాగ్రత్తలు పాటిద్దాం... క్షేమంగా ఉందాం! నేను ఈ వారం కాలేయాన్ని అంశంగా తీసుకొని బొమ్మలు తయారు చేశాను. మీకందరికీ కాలేయం గురించిన వివరాలు తెలియజేయాల నుకున్నాను. మానవ శరీర అవయవాలలో కాలేయం ఎంత ప్రధానమైనదో తెలుసా మనందరం ప్రాణప్రదం. అతి ముఖ్యం అని భావించే హృదయం కన్నా ప్రధానం. అత్యంత ప్రాధాన్యం గలిగిన కాలేయం గురించిన వివరాలు తెలుసుకుందాం. ఈ మధ్య కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రమాద తీవ్రతను తగ్గిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల లోనూ వైద్యులు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు జరపడం ఎంతో ఆనందదాయకమైన విషయం. మానవులలో కాలేయం దయాఫ్రం కిందుగా కుడివైపు ఎగువ పొత్తి కడుపు భాగంలో ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థలో ఒక అనుబంధ అవయం జీర్ణక్రియకు, పెరుగుదలకు కావల్సిన జీవరసాయనాల సంశ్లేషణ వంటి అనేక ముఖ్యమైన పనులను చేస్తుంది. గ్లైకోజన్ నిల్వల నియంత్రణ, హార్మోన్ల ఉత్పత్తిని చేస్తుంది. శరీరంలో హెపాటిక్, ఆర్టరీ, హెపాటిక్ వీన్, హెపాటిక్ పోర్టర్ వీన్ ఉంటాయి. కాలేయం ద్వారా ఉత్పత్తి చేయబడిన పిత్తరసం చిన్నపేగుల్లోకి పంపబడుతుంది. ఇది జీర్ణక్రియకు సహకరిస్తుంది. అత్యంత ప్రధానమైన కాలేయాన్ని నేను చిక్కుడు గింజలతో తయారు చేశాను కుక్కల ఆహారమైన 'పెడిగ్రీ'తో గతంలో ఎన్నో బొమ్మలు చేశాను. ఈరోజు కాలేయాన్ని తయారు చేశాను. ఈ విధంగా రకరకాల బొమ్మలు చేసి కాలేయం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అనుకున్నాను. ఇంతకు ముందు శరీర అంగాల పొడుపు కథల్లో భాగంగా కాలేయం గురించి కూడా పొడుపు కథలు రాసి ప్రచురించాను. కాలేయం గురించి అనేక కవితలు రాశాను. 'మిఠాయిపొట్లం' అనే పొడుపు కథల పుస్తకంలో మానవ దేహంలోని అవయవాల పొడుపుకథలు రాశాను. కాలేయం చెడిపోతే వచ్చే సమస్యలను ముగ్గులుగా వేసి వాటికి మెడికల్ రంగోలి అని పేరు పెట్టాను. కాలేయంలోని రక్తనాళాలలో పెద్ద మొత్తంలో రక్తం నిల్వ చేయబడుతుంది. శరీరంలో అధిక రక్త పరిమాణాలు ఉన్న సమయాలలో విలువైన ప్రముఖమైన రక్త రిజర్వాయర్‌గా పని చేస్తుంది. అదే విధంగా శరీరంలో రక్త పరిమాణం నిల్వలు తగ్గిన సమయంలో అదనపు రక్తాన్ని సరఫరా చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటుంది. శరీరానికి కావలసిన శోషరసంలో సగభాగం కాలేయంలోనే తయారవుతుంది. కాలేయం గ్లూకోరోనిడేషన్ ద్వారా 'బిల్‌రూబిన్'ను విచ్ఛిన్నం చేస్తుంది. ఇన్సులిన్ మరియు ఇతర హార్మోన్ల విచ్ఛినాన్ని కాలేయమే చేస్తుంది. శరీరంలోని లైపో ప్రోటీన్లలో ఎక్కువ భాగం సంశ్లేషణ చెందుతాయి. కొవ్వులను కరిగించటానికి కావల్సిన బైల్ జ్యూస్‌ను కాలేయం ఉత్పత్తి చేస్తుంది. మా పొలంలో వేసిన వరి పంటలో కొన్ని వరి కంకుల్ని తెచ్చి పిచ్చుకల కోసం గుమ్మానికి కట్టాను. అలాగే కొన్ని వడ్లను కూడా తెచ్చి ఇంటిలో పెట్టుకున్నాను. నేను పండించిన గింజలు ధాన్యాలను నా బొమ్మల్లో ఉప యోగించుకోవాలని నా కోరిక. అలా ఇంట్లో ఉన్న చెట్లే కాకుండా పొలంలో ఉన్న చెట్లు కూడా నా బొమ్మల కోసం తమ జీవితాలను ధారపోస్తున్నాయి. ఈరోజు 'ఆహార ధాన్యాల గిడ్డంగి' అని పిలవబడే కాలేయాన్ని ఆహార ధాన్యాలతో తయారు చేస్తున్నాను.

# కవ్విస్తున్న ఉత్తర కొరియా



**తూర్పు సముద్రంలో రెండు క్షిపణుల ప్రయోగం**

**ఈ నెలలో ఆరో ప్రయోగమన్న దక్షిణ కొరియా మిలటరీ**

సియోల్: ఆయుధ పరీక్షలను ఉత్తర కొరియా ఆపట్లేదు. వరుస పెట్టి ప్రయోగాలు చేస్తూ పక్క దేశాలను భయపెడుతోంది. ఉద్రిక్తతలను పెంచేలా గురువారం మరోసారి రెండు బాలిస్టిక్ మిసైళ్లను సముద్రంలోకి ప్రయోగించింది. దీంతో ఈ నెలలో ఆ దేశం చేపట్టిన ప్రయోగాల సంఖ్య ఆరుకు చేరుకుందని దక్షిణ కొరియా మిలటరీ వెల్లడించింది. ఉత్తర కొరియాలోని హామ్‌హంగ్ టౌన్ నుంచి ఈ ప్రయోగాలు జరిగాయని, 5 నిమిషాల వ్యవధిలో రెండు మిసైళ్లను వదిలారని తెలిపింది. ఈ ప్రయోగాల వల్ల జపాన్ తీరంలో నౌకలు, విమానాలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడ తెలిపారు. అమెరికాతో ఆగిపోయిన అణ్వస్త్ర దౌత్య చర్చలు మళ్లీ జరిగేలా, తమపై విధించిన ఆంక్షలను ఎత్తేసేలా ఒత్తిడి పెంచాలనే ఉద్దేశంతో ఉత్తర కొరియా ఇలా ప్రయోగాలు చేస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బైడెన్ సర్కారు ఉత్తర కొరియాతో అణ్వస్త్రాల నిరోధానికి సంబంధించి చర్చలు ప్రారంభించినా.. ఆయుధాలను కిమ్ పూర్తిగా విడిచిపెట్టే వరకూ ఆంక్షలు తొలగించకూడదని భావిస్తోంది. 2016 నుంచి అంతర్జాతీయ ఆంక్షలు కొనసాగుతుండటంతో ఉత్తర కొరియా ప్రధాన ఎగుమతి కార్యకలాపాలు చాలా వరకు ఆగిపోయాయి.

చైనా వైపు మళ్లీ తెరుచుకున్న సరిహద్దులు : కరోనా వల్ల దాదాపు రెండేళ్ల పాటు కఠినమైన లాక్‌డౌన్ పెట్టిన ఉత్తర కొరియా.. సరిహద్దులను క్రమం గా తెరుస్తోంది. చైనా నుంచి సరుకు రవాణాను తిరిగి ప్రారంభించడంతో ఈ విషయం స్పష్టమవుతోంది. గత వారం యాలూ నదిని దాటి ఉత్తర కొరియాకు గూడ్స్ రైలు వచ్చిందని, సరుకును ఖాళీ చేసిందని వాణిజ్య శాటిలైట్ చిత్రాలు చెబుతున్నాయి. అమెరికా ఆంక్షలతో తలకిందులైన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కరోనా వల్ల మరింత దిగజారిందని తాజా పరిణామాల వల్ల తెలుస్తోంది. అయితే దక్షిణ కొరియాలోని ఓ వర్గం మీడియా మాత్రం.. కిమ్ తండ్రి 80వ పుట్టిన రోజు వేడుకలు వచ్చే నెలలో జరగనున్నాయని, ఆ తర్వాత ఏప్రిల్ నెలలో తన తాత 110 పుట్టిన రోజు ఉందని, ఈ వేడుకలకు గాను ప్రజలకు అవసరమైన ఆహారం, ఇతర నిత్యావసరాలను బహుమతిగా అందివ్వడానికి తాత్కాలికంగా సరిహద్దును తెరిచినట్టు చెబుతోంది.

దక్షిణ కొరియా లెక్కల ప్రకారం చైనాతో ఉత్తర కొరియా వాణిజ్యం 2020 దాదాపు 80 శాతం తగ్గింది. 2021లో సరిహద్దులు మూసేయడంతో మళ్లీ 2/3వంతు తగ్గిపోయింది. ఉత్తర కొరియాలో ఇంకా వ్యాక్సినేషన్ మొదలు కాలేదు. సరిహద్దులు తెరిచిన పరిస్థితుల్లో వ్యాక్సినేషన్‌పై ఆ దేశం ఎలా స్పందిస్తుందోనని అనుకుంటున్నారు. సరిహద్దు పట్టణాల్లో డిసిన్‌ఫెక్టెంట్ జోన్లను ఉత్తర కొరియా ఏర్పాటు చేసుకుందని దక్షిణ కొరియా చెబుతోంది.

# మరో వివాదంలో వైసీపీ నేత

గుంటూరు, : వైసీపీ నేతలపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కెసినో, అపైన బాలికతో వ్యభిచారం చేయించేంత నీచానికి కూడా అధికార పార్టీ నేతలు పాల్పడుతున్నారు. తాజాగా వెలుగు చూసిన మీడియా కథనం ప్రకారం.. మాజీ మంత్రి, ప్రస్తుత వైసీపీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ రైట్ హ్యాండ్ భూశంకరరావు వ్యభిచారం కేసులో అరెస్ట్ కావడం సంచలనం అవుతోంది. కాసుల కోసం కక్కుర్తి పడి వైసీపీ నేతలు ఎంతకైనా తెగించేస్తారా అంటూ పబ్లిక్ నుంచి పబ్లిక్ గానే వస్తున్న విమర్శలు.అధికార వైసీపీ నేతల దోపిడీ చర్యలపై మరో సంఘటన ఇప్పుడు మీడియాలో బాగా వైరల్ అవుతోంది. బాలికతో వ్యభిచారం చేయించారనే కేసులో గుంటూరులోని అరండల్ పేట పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఆ ఐదుగురు నిందితుల్లో వైసీపీలో ఉన్న ఓ మాజీ మంత్రి ముఖ్య అనుచరుడు కన్నా భూశంకరరావు ఉడడం ఇప్పుడు వార్తల్లోకి వచ్చింది. కరోనా బారిన పడిన తల్లీ కూతురు జీజీహెచ్ లో చేరారు. చికిత్స పొందుతూ తల్లి తనువు చాలించింది. కరోనా పూర్తిగా నయం కావాలంటే నాటు వైద్యం చేయిస్తానని జీజీహెచ్ లో పరిచయమైన ఓ మహిళ బాలిక తండ్రికి మాయమాటలు చెప్పింది. ఆమెను నమ్మిన తండ్రి తన కూతుర్ని ఆ మాయ లేడి వెంట పంపించాడు.కరోనా తగ్గిన తర్వాత ఆ బాలికను ఆ కిలాడీ వ్యభిచారంలోని దింపింది. గుంటూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ లాంటి చోట్ల వ్యభిచారం చేయించింది. ఈ క్రమంలో విజయవాడలో తప్పించుకున్న ఆ బాలిక పేరేచర్లలో ఉన్న తండ్రి వద్దకు చేరుకుని, మేడికొండూరు పీఎస్లో ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అరండల్ పేటకు కేసును బదిలీ చేశారు. అరండల్ పేట పోలీసుల విచారణలో ఈ వ్యభిచార ముఠాలో 45 మంది హ్యాండ్ ఉన్నట్లు తేలింది. వారిలో వైసీపీ నేత ముఖ్య అనుచరుడు, నిజాంపట్నానికి చెందిన కన్నా భూశంకరరావు, మరికొందరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.భూశంకరరావు వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకట రమణ అనుచరుడే అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. ఎన్ని నేరాలు చేసినా జగన్ రెడ్డి కాపాడతారనే ధైర్యంతోనే వైసీపీ నేతలు అకృత్యాలకు బరితెగిస్తున్నారని నిప్పులు చెరిగారు. 'యధా లీడర్.. తథా కేడర్' అంటూ సీఎం జగన్, మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ మోపిదేవితో కలిసి భూశంకరరావు ఉన్న ఫొటోను లోకేశ్ తన ట్వీట్ కు జతచేశారుఇప్పటికే కేసినో దందా ఏపీలో హల్‌చల్ చేస్తోంది. తెలుగు ప్రజలకు అస్సలు అవగాహన, అలవాటు లేని కెసినో సంస్కృతిని దిగుమతి చేసి, పండగ పేరుతో కోట్లాది రూపాయలు జనం నుంచి గుంజుకున్నదీ ఆ సర్కార్ లోని మంత్రివర్యుడే అని మీడియా, ప్రతిపక్షం టీడీపీ కోడై కూస్తోంది. అఫ్ కోర్స్..! కెసినో తన రెండున్నర ఎకరాల కే కన్వెన్షన్ లో నిర్వహించినట్లు నిరూపిస్తే.. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానంటూ ఆ ప్రబుద్ధుడు మేకపోతు సవాల్ కూడా చేశారనుకోండి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో కెసినో కంపు మీద కయ్యం బాగా ముదిరిపోతోంది. ఇలాంటి సమయంలో వ్యభిచార-మ్ లాంటి నీచ ప్రవృత్తికీ తెగిస్తుండటం మరింత దారుణం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ నేతలు ఇంకెంత కింది స్థాయికి దిగజారుస్తారో అనే ఆందోళన పలువరి నుంచి వ్యక్తం అవుతోంది. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలపై ముఖ్య నేత స్పందన ఎలా ఉంటుందనే ప్రశ్న తెర మీదకు వస్తోంది.

అక్రమంగా కెసినో నిర్వహించిన మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని, అసలు కేబినెట్ నుంచే బర్తరఫ్ చేయాలని టీడీపీ నేతలు గవర్నర్ ను డిమాండ్ చేస్తున్నారు. బాలికతో వ్యభిచారం చేయించిన కేసులో అరెస్టయిన భూశంకరరావును టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు కాపాడతారో లేక చర్యలు తీసుకుంటారో

# గ్రామాల్లో ఆర్థిక కష్టాలు

మెదక్, : గ్రామాల్లో ఆర్థిక కష్టాలు నెలకొన్నాయి. కనీసం బ్లీచింగ్ కొనుగోళ్లకు కూడా రూపాయి లేదు. మూడు నెలల నుంచి పంచాయతీ ఖజానాకు తాళం వేసిన ప్రభుత్వం ఇప్పటికీ అవే ఆంక్షలు కొనసాగిస్తోంది. ఫలితంగా పారిశుద్ధ్యానికి కూడా కష్టాలు నెలకొన్నాయి. మరోవైపు పంచాయతీ సిబ్బంది వేతనాలు ఇంకా ఆలస్యమవుతూనే ఉన్నాయికరోనా వ్యాప్తి నేపథ్యంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి వీధుల్లో రోజువారీగా క్లీనింగ్ చేసి, బ్లీచింగ్ , రసాయనాలను పిచికారీ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కొవిడ్ వ్యాప్తి ఉన్న నివాస గృహాల చుట్టూ రోజుకు మూడుసార్లు బ్లీచింగ్ చేయాలంటూ సూచించారు.

కానీ గ్రామాల్లో బ్లీచింగ్ కొనుగోలు చేసేందుకు చిల్లిగవ్వ లేదు. అటు డీపీఓల నుంచి కూడా బ్లీచింగ్ సరఫరా చేయడం లేదు. దీంతో బ్లీచింగ్ ను కొన్నిచోట్ల సర్పంచ్ లు సొంతంగా కొనుగోలు చేసి చల్లుతున్నారు. గత మూడు నెలల నుంచి సొంతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నామని, కానీ రూపాయి బిల్లు కూడా ఇవ్వడం లేదని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలోని 12,751 గ్రామ పంచాయతీలకు సంబంధించి అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ. 1100 కోట్లు పెండింగ్ లో ఉండగా ఈ చెక్కులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. పల్లె ప్రగతి నిధులు కూడా ఆపేశారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేసినట్లు జీవో ఇచ్చినా.. వాటిని డ్రా చేసుకునేందుకు మాత్రం అవకాశం లేదు. పంచాయతీ ట్రెజరీల్లో పల్లె ప్రగతి నిధి బ్యాలెన్స్ చూపిస్తున్నారు. కానీ చెక్ లు మాత్రం క్యాష్ కావడం లేదు. మిషన్ భగీరథతో పాటుగా ప్రకృతివ నాలు, వైకుంఠధామాలు, హరితహారం వంటి పనుల బిల్లులు కూడా ఆపేశారు. ప్రస్తుతం ట్రాక్టర్ల ఈఎంఐ చెల్లింపులు ఈ నెలలో చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం వేతనాలు మినహా ఒక్క రూపాయి విడుదల చేయరాదంటూ స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పుడు పంచాయ తీల్లో తీసుకున్న ట్రాక్టర్లకు ఈఎంఐ చెల్లింపులు కష్టంగా మారుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఈ చెక్కులు రిటర్న్ కావడంతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఖాతాలపై ప్రభావం పడుతోంది. ఈసారి కూడా చెక్కులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మాత్రం బిల్లులు విడుదల చేసే ఛాన్స్ లేదని అధికారులు చెప్పుతున్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధుల జీతాలు కూడా ఆలస్యమవుతున్నాయి. ప్రతినెలా సర్పంచ్ లకు వేతనాలు ఇస్తామని ప్రభుత్వం గతేడాది జీవో జారీ చేసింది. కానీ నెలనెలా వేతనాలు రావడం ఇబ్బందిగానే మారింది. ఈ నెలలో ఇంకా పంచాయతీ కార్మికులకు జీతాలు కూడా జమ కాలేదు.

# దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయండి : కలెక్టర్



కరీంనగర్: హుజూరాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశించారు. పాడి పరిశ్రమ యూనిట్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. దళిత బంధు యూనిట్ల గ్రౌండింగ్ కమిటీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవ ర్గంలో లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న పాడిపరిశ్రమ యూనిట్లకు గ్రామాల వారిగా పాడి గేదెల కొనుగోలుకు కరీంనగర్ డైరీ, విజయ డైరీ ప్రతినిధులు లబ్ధిదారులను ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు తీసుకువెళ్లి పాడి గేదెలను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న ఇతర లాభసాటి యూనిట్లను సెంట్రింగ్, ఫర్టిలైజర్, మెడికల్ షాప్, మినీ సూపర్ మార్కెట్ లకు సంబంధించి ఎస్ బిఐఆర్ సేతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సమగ్ర శిక్షణ ఇప్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.

మంజూరైన యూనిట్లను లబ్ధిదారులు సొంతంగా నిర్వహించుకోవాలని ఇతరులకు అమ్ముతే, యూనిట్లు రద్దు చేస్తామని తెలిపారు. ఇదివరకే లబ్ధిదారులకు గ్రౌండింగ్ చేసిన జెసిబి, హార్వెస్టర్ లు, డీసీఎం వాహనాలకు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలని మోటార్ వెహికల్ అధికారిని ఆదేశించారు. దళిత బందు యూనిట్లు గ్రౌండింగ్ చేసే సమయంలో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని, యూనిట్లు మంజూరు చేస్తామని ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు డిమాండ్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

# మృత్యువుతో ఆరు నెలల పోరాటం.. చావును గెలిచిన ఫ్రంట్లైన్ వర్కర్

కరోనా మహమ్మారి భయభ్రాంతులకు గురిచేస్తున్న వేళ ఓ ఫ్రంట్ లైన్ వర్కర్ ఎలా వైరస్కు గురయ్యాడు. తను ఎలాంటి కఠినమైన సిచ్యుయేషన్ని ఎదొర్కొన్నాడు. తనకు అందిన సాయం.. మృత్యువుతో పోరాడి ఎలా సర్వైవ్ అయ్యాడో.. ఓ సక్సెస్ఫుల్ స్టోరీ చదివి తెలుసుకుందాం.. అతని పేరు అరుణ్ కుమార్ . దుబాయ్ లో ఓ పేద్ద హాస్పిటల్ లో జాబ్ . అతని సొంత రాష్ట్రం మాత్రం కేరళ. హ్యాపీగా గడిచిపోతున్న అతని జీవితంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించింది. ఫ్రంట్ లైన్ వర్కర్‌గా ఉన్న అరుణ్‌కుమార్ అబుదాబిలోని ఒఒఊ హాస్పిటల్ లో ఆపరేటింగ్ థియేటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అప్పటికి అతను13 ఏళ్లుగా ఆ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నాడు . తన డ్యూటీలో భాగంగానే అరుణ్ కుమార్ కూడా కరోనా అటాక్ అయ్యింది. సెకండ్ వేవ్ టైమ్ .. గత ఏడాది జులైలో అబుదాబిలో కరోనా కరాళ నృత్యం చేస్తోంది. విపరీతమైన కేసులు వస్తున్నాయి. తన డ్యూటీలో తీరికలేకుండా వర్క్ చేస్తున్నాడు. పనిలో తలమునకలై ఉన్న అరుణ్ కుమార్ కి కాస్త నలతగా అనిపించింది. మరో రెండ్రోజులకు జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వచ్చాయి. ఇక తనకు కూడా కరోనా వచ్చిందని భావించి మెడికల్ టెస్ట్ చేయించుకున్నాడు. ఆ టెస్టుల్లో పాజిటివ్ గా తేలింది. అయితే అతను మనో ధైర్యాన్ని కోల్పోలేదు. ఎంతో మందిని ఇదే హాస్పిటల్ నుంచి కోలుకోని సంతోషంగా ఇంటికి వెళ్లడం చూశాడు. అయినా తన ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఎక్కడో కాస్త జంకు అనిపించింది. పాజిటివ్ అని తేలిన వెంటనే అరుణ్ తనకు తాను హోం క్వారంటైన్ లో ఉన్నాడు. అయితే తను అనుకున్నంత ఈజీగా హెల్త్ రికవరీ అవుతుందనుకోలేదు. హెల్త్ కండిషన్ రోజు రోజుకూ దెబ్బతింటోంది. వైరస్ ఊపిరితిత్తులను అటాక్ చేసింది. తీవ్రమైన ఇన్ ఫెక్షన్ సోకినట్లు చెకప్ లో తేలింది.



శ్వాస తీసుకోవడంలో కాస్త కూడా రిలీఫ్ కనిపించడం లేదు. చాలా ఇబ్బందిగా శ్వాస అందుతోంది. తన పరిస్థితి ఏంటో తనకు అర్థం అవుతోంది. ఇక తనకు చివరి ఘడియలు వచ్చినట్టు భావించాడు. అయినా చివరిదాకా పోరాడాలని నిర్ణయించుకున్నాడు. వెంటనే తను పనిచేస్తున్న హాస్పిటల్ లోనే అడ్మిట్ అయ్యాడు. అతని పరిస్థితి గమనించిన డాక్టర్లు కృత్రిమ ఊపిరితిత్తుల (ECMO యంత్రం) సహాయం అందించారు.

దాంతో కాస్త ఫ్రీగానే ఊపిరి పీల్చుకుంటున్నాడు. అయితే ఆ తర్వాత చాలా కాంప్లికేషన్స్ తలెత్తాయి. అతను గుండె ఆగిపోవడంతో సహా.. అనేక అడ్డంకులను ఎదురయ్యాయి. ట్రాకియోస్టోమీ, బ్రోంకోస్కోపీ కూడా చేశారు. అతని చికిత్సకు ఎఖూ హెల్త్ కేర్ అనే సంస్థ సపోర్ట్ గా నిలిచింది. వైద్యానికి కావాల్సిన ఫండ్ ని సమకూర్చింది. వారు అతనికి దాదాపు రూ.50 లక్షల దాకా ఆర్థిక సహాయం అందించారు. అరుణ్ కృత్రిమ ఊపిరితిత్తుల సహాయంతో 118 రోజుల పాటు హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ తీసుకున్నాడు.

కరోనా సోకి మృత్యువు చివరి అంచులదాకా వెళ్లిన అతను అద్భుతంగా కోలుకున్నాడు. తన కుటుంబం, స్నేహితులను కలవడానికి కేరళలోని తన సొంతింటికి రావడానికి రెడీ అయ్యాడు. డిశ్చార్జి రోజు అబుదాబిలోని బుర్జీల్ హాస్పిటల్‌లో ఒక పెద్ద కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ తో పనిచేసే సహచర మిత్రులు అంతా కలిసి కొంత మొత్తం జమచేశారు. వారి నుండి టోకెన్‌గా అతనికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా అరుణ్ భార్యకు ఉద్యోగం ఇస్తామని ఆ హాస్పిటల్ తెలిపింది. అతని పిల్లల చదువు కోసం అయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తామని ఓ హెల్త్ కేర్ గ్రూప్ ముందుకొచ్చింది. ఇక అరుణ్ కష్టాలన్నీ తీరినట్టే.. అయితే.. అతని జీవితం కోసం జరిగిన ఈ తీవ్రమైన పోరాటంలో.. తనకు ఏం జరిగిందనే విషయాలు చాలా గుర్తు లేవు అంటున్నాడు అరుణ్ . మృత్యువు కోరల నుంచి తప్పించుకున్నానని మాత్రం తెలుసు, నా కుటుంబ, దోస్తులు, వందలాది మంది ప్రార్థనల కారణంగా.. ఎంతోమంది దాతల సాయం కారణంగా నేనీ రోజు జీవించి ఉన్నాను అంటూ కన్నీరు పెట్టాడు. అయితే.. మిన్నల్ మురళి స్టార్ టోవినో థామస్ బుర్జీల్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

"నా లేటెస్ట్ హిట్ 'మిన్నల్ మురళి'లో సూపర్ హీరో పాత్ర పోషించినా.. నిజ జీవితంలో మాత్రం అరుణ్ లాంటి వాళ్లే సూపర్ హీరోలు అని కొనియాడారు. అరుణ్ లాంటి వ్యక్తికి సాయం అందించడం, అతడిని అన్ని రకాల ఆదుకోవడం చూస్తుంటే సమాజంలో ఇంకా మానవత్వం బతికే ఉందని స్పష్టమవుతోంది.

ఇది మనందరికీ గర్వకారణం. అతని స్ఫూర్తిదాయకమైన పోరాటం గురించి తెలుసుకుని సంతోషించాను.

నేను రీల్‌లో సూపర్‌హీరో మాత్రమే కానీ, మహమ్మారిని తరిమేయడంలో ముందుండి పోరాడుతున్న అరుణ్ వంటి మిలియన్ల మంది ఫ్రంట్‌లైన్ యోధులే రియల్ లైఫ్ లో సూపర్‌హీరోలు. ప్రాణాంతక వైరస్ నుండి ప్రపంచాన్ని రక్షించడంలో వారి నిబద్ధత, వృత్తి ధర్మం ఎంతో గొప్పది. మానవజాతి వారికి శాశ్వతంగా రుణపడి ఉంటుంది".. అని స్టార్ హీరో టోవినో థామస్ చెప్పారు.

## రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

**- అదనపు కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజా ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులు,తదితర వాటికి సంబంధిత రెవెన్యూ అధికారులు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యాన్ని అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ధరణి పోర్టల్‌లోని దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కళ్యాణలక్ష్మి,శాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. కుల,ఆదాయ, నివాస, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం చేయకుండా చూడాలని సంబంధిత తహశీల్దార్ కు సూచించారు.కార్యా లయంలోని రికార్డులు భద్రపరిచే గదిని ఆయన పరిశీలించి రికార్డులు, రిజిస్టర్లు తనిఖీచేశారు. శాదీముబారక్ పథకంలో భాగంగా 66 మందికి లబ్ది చేకూర్చడం జరిగిందని అదనపు కలెక్టర్ కు తహశీల్దార్ వివరించారు.


# సలహాదారులకు జవాబుదారీతనం ఏముంటుంది? హైకోర్టు

అమరావతి:ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర కార్యనిర్వహణ వర్గంలో ఉన్నతస్థాయి వ్యక్తులు సలహాదారుల నియామకానికి నిర్ణయం తీసుకున్నారన్న అడ్వకేట్ జనరల్ వాదనపై తీవ్రంగా స్పందించింది. ఉన్నతస్థాయి వ్యక్తులు కూడా ప్రభుత్వంలో భాగమే కానీ.. వారే ప్రభుత్వం కాదని తేల్చిచెప్పింది. వారు చట్టబద్ధపాలనను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. పరిపాలనా వ్యవహారంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. రోడ్డుమీదున్న వ్యక్తులను రాత్రికి రాత్రి సలహాదారులుగా నియమించుకోవడానికి వీల్లేదంది. బయట నుంచి ప్రభుత్వంలోకి సలహాదారులుగా వచ్చిన వ్యక్తులకు జవాబుదారీతనం ఏముంటుందని నిలదీసింది. వారి నియామకానికి నిబంధనలు, ప్రవర్తన నియమావళి ఎక్కడున్నాయని ప్రశ్నించింది. సలహాదారులు మంత్రుల సమావేశాల్లో పాల్గొంటారని.. ప్రభుత్వ టెండర్లు, కీలక నిర్ణయాలపై అంతర్గత సమాచారం వారి ద్వారా బయటకు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. సలహాదారుల నియామక రాజ్యాంగబద్ధతను తేలుస్తామని పునరుద్ఘాటించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు అంతు ఎక్కడని వ్యాఖ్యానించింది. వాదనల కొనసాగింపునకు విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం గురువారం ఈ ఆదేశాలిచ్చింది. దేవాదాయశాఖ సలహాదారుగా జ్వాలాపురపు శ్రీకాంత్ నియామకాన్ని సవాలు చేస్తూ ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధి హెచ్‌కే రాజశేఖరరావు, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా ఎన్.చంద్రశేఖరరెడ్డిని




నియమించడాన్ని సవాలు చేస్తూ విశ్రాంత ఉద్యోగి ఎస్.మునెయ్య హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. ఇవి గురువారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. రాజశేఖరరావు తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ.. 'నచ్చినవారిని సలహాదారులుగా నియమించి, వారి జీతభత్యాల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి భారీగా ఖర్చు చేస్తున్నారు. సలహాదారుల నియామక వివరాలను కోర్టు ముందుంచిన ప్రభుత్వం.. నియామక నిబంధనలు, అర్హతలేమిటో అందులో పేర్కొనలేదు. సలహాదారులను నియమించే శాసనాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. అవి రాజ్యాంగేతర నియామకాలు' అని చెప్పారు. చట్టబద్ధత లేని ఆ నియామకాలను రద్దు చేయాలని కోర్టును కోరారు. మరో పిటిషనర్ మునెయ్య తరఫున న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదన లు వినిపిస్తూ.. 'రాష్ట్ర ప్రభుత్వం 100 మందికి పైగా సలహాదారులను నియమించి, వారందరికీ క్యాబినెట్ హోదా కల్పించింది. భారీగా జీతభత్యాలు చెల్లిస్తోంది. కొందరు రాజకీయ నాయకులను సలహాదారులుగా నియమిస్తూ పునరావాస కేంద్రంగా మార్చింది' అన్నారు. సలహాదారు చంద్రశేఖరరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది హేమేంద్రనాథ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గత ప్రభుత్వ హయాంలోనూ సలహాదారులను నియమించారని, అప్పుడు ఎవరూ ప్రశ్నించలేదన్నారు. సలహాదారుల నియామకాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ జరుగుతున్నవేనన్నారు. రాజకీయ కారణాలతో వేసిన వ్యాజ్యాలను కొట్టేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ..'సలహాదారుల నియామకాన్ని నిలువరిస్తూ చట్టమేమీ లేదు. గత ప్రభుత్వాలూ సలహాదారులు, నిపుణులు, కన్సల్టెంట్లను నియమించాయి. వారి వల్ల ప్రభుత్వ పనితీరు మెరుగుపడింది. సలహాదారులు ప్రభుత్వ అధికారులు కాదు. అధికార విధుల్లో జోక్యం చేసుకోరు. అవసరానికి తగినట్లు నిర్దిష్ట కాలానికే సలహాదారులను నియమిస్తున్నాం. వారి సంఖ్య భారీగా లేదు. వారివి రాజ్యాంగేతర నియామకాలు కాదు. సలహాదారులపై గతంలో ఏవైనా క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఉంటే ఆ వివరాలతో పాటు, న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను కోర్టు ముందుంచుతాం. సమయం ఇవ్వండి. సలహాదారుల నియామకంపై న్యాయస్థానం ఏదైనా విధానం, మార్గదర్శకాలు సూచిస్తే అనుసరిస్తాం' అని అన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. తాము ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వబోమని, సలహాదారుల నియామక రాజ్యాంగబద్ధతను మాత్రమే తేలుస్తామని స్పష్టం చేసింది. సలహాదారులను అన్ని ప్రభుత్వాలూ నియమిస్తున్నాయని, తాము నిర్దిష్టంగా ఏ ప్రభుత్వాన్నీ తప్పుపట్టడం లేదంటూ విచారణను వాయిదా వేసింది.

## కోడూరు-మేదరమెట్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నాలుగు ప్యాకేజీల బిడ్లు ఖరారు



అమరావతి: శ్రీసత్యసాయి జిల్లాలోని కోడూరు నుంచి ప్రకాశం జిల్లా మేదరమెట్ల వరకు నిర్మించనున్న ఆరు/నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నాలుగు ప్యాకేజీల టెండర్లను భారత జాతీయరహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ఖరారు చేసింది. వీటిలో చెరో రెండింటిని దిలీప్ బిల్డ్‌కాన్, రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థలు దక్కించుకున్నాయి. ప్యాకేజీ-1 చిలమత్తూరు మండలం కోడూరు నుంచి గోరంట్ల మండలం వనవోలు వరకు 24.3 కి.మీ.కు అంచనా విలువ రూ.594.10 కోట్లుకాగా, అంతకంటే 0.9 శాతం అధికంగా కోట్‌చేసి దిలీప్ బిల్డ్‌కాన్ బిడ్ దక్కించుకుంది. ప్యాకేజీ-2 వనవోలు నుంచి నల్లమాడ మండలం వంకరకుంట వరకు 21.4 కి.మీ.కు అంచనా రూ.479.68 కోట్లుకాగా, 3.84 శాతం తక్కువకు కోట్‌చేసి రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సొంతం చేసుకుంది. ప్యాకేజీ-3 వంకరకుంట నుంచి తలుపుల మండలం ఓదులపల్లి వరకు 26.3 కి.మీ.కు రూ.675.15 కోట్ల అంచనా విలువతో టెండరు పిలవగా, రాజ్‌పత్ ఇన్‌ఫ్రా 3.26 శాతం అదనంగా కోట్‌చేసి టెండరు దక్కించుకుంది. ప్యాకేజీ-4 ఓదులపల్లి నుంచి వైఎస్ఆర్ జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లి వరకు 24.3 కి.మీ.కు రూ.740 కోట్ల అంచనా విలువతో టెండరు పిలవగా, దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ 4.6 శాతం ఎక్కువకు కోట్‌చేసి బిడ్‌ను సొంతం చేసుకుంది.

# గ్రేడ్ 2 మున్సిపాలిటీగా పుట్టపర్తి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నగర పంచాయతీ నుంచి గ్రేడ్2 మున్సిపాలిటీగా అవతరించింది. చిత్రావతినది ఒడ్డున కొండకోనల్లోని కుగ్రామమైన గొల్లపల్లి.. నేడు జిల్లా కేంద్రంగా ఏర్పడింది. కనీసం రహదారి తాగునీటి సౌకర్యం లేని పుట్టపర్తి ప్రపంచ పటంలో విశిష్ఠస్థానం చాటుకుంది. అంచలంచెలుగా పుట్టపర్తి పంచాయతీలోకి ఎనుములపల్లి, బ్రహ్మణపల్లి, బీడుపల్లి, బడేనాయక్‌తండా పంచాయతీలు విలీనం చేసి.. 2006లో మేజర్ పంచాయతీగా ఏర్పడింది. 2011లో నగర పంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2014లో ప్రథమంగా నగర పంచాయతీ ఎన్నికలు జరిగాయి. శ్రీసత్యసాయి జిల్లాగా గతేడాది ఏప్రిల్ 4న ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో పుట్టపర్తి నగర పంచాయతీని గ్రేడ్2 మున్సిపాలిటీగా చేస్తూ గురువారం ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 2011 లెక్కల ప్రకారం 31,610 మంది జనాభా, 59.77 కిలోమీటర్ల విస్తీర్ణంలో 518 చదరపు కిలోమీటర్ల జనసాంద్రతగా పుట్టపర్తి నగర పంచాయతీగా ఏర్పాటైంది. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం 40 వేలు మంది ఉండటం, పుట్టపర్తి నగర పంచాయతీ సంవత్సర ఆదాయం రూ.4.47 కోట్లు వస్తోంది దేశ, విదేశీ భక్తులు ప్రతి ఏటా



ఆరు లక్షల మంది పుట్టపర్తికి సత్యసాయి మహాసమాధి దర్శనార్థం వస్తుంటారు. గ్రేడ్2 మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని 2022 నవంబరులో కౌన్సిల్ సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి పంపారు. జిల్లా కేంద్రంగా ఏర్పడినందున అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని, మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తూ.. ఏపీ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జీవో నెంబర్ 18 జీవో జారీ చేసింది. పుట్టపర్తి మున్సిపాలిటీగా ఏర్పాటు వల్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు వస్తాయి. అయితే ప్రజలపై పన్నుల భారం పడనుంది.

# భూసారం.. ఫలితం నిస్సారం!

కొన్నేళ్లుగా భూసార పరీక్షలు, కార్డులు సక్రమంగా అందించారు. గత ప్రభుత్వ హయాంలో మట్టి నమూనాలు గుట్టలు గుట్టలుగా వచ్చే వి. అంత ప్రాధాన్యం ఉన్న కేంద్రాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. గత మూడేళ్లలో నిధులు ఇవ్వలేదు. పరీక్షలకు కావాల్సిన రసాయనాలు లేవు. ఒక్క పరీక్ష కూడా చేయలేదు. ఉన్న సిబ్బందిని రెండేళ్ల కిందట వ్యవసాయశాఖ ఇతర చోట్లకు డెప్యుటేషన్‌పై పంపారు. ఇటీవల సిబ్బందిని మళ్లీ నియమించారు. రసాయనాలు సరఫరా చేయలేదు. చేసేది లేక సిబ్బంది అరకొరగా మట్టి పరీక్షలు చేస్తున్నారు. నాణ్యమైన పంట ఉత్పత్తులకు భూసార ఫలితాలు ఆధారంగా చేసే సాగే శ్రేయస్కరం అన్నది వ్యవసాయ శాస్త్రవేత్తల మాట. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫలమవుతోంది. గత మూడేళ్లుగా ప్రణాళికలు బాగున్నా.. కాగితాలకే పరిమితమవుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఏటా లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఆచరణలో లేదు. మూడేళ్లుగా ఒక్క పైసా ఇవ్వలేదు.. పరీక్ష చేసిందేలేదు. కొంత మంది రైతులు మాత్రమే నేల స్వభావాన్ని బట్టి యాజమాన్య పద్ధతులు పాటిస్తున్నారు. జాతీయ సుస్థిర వ్యవసాయ ప్రాజెక్టు(ఎన్ఎంఎస్ఏ) కింద 2015-19 వరకు 40,786 మట్టి నమూనాలు తీసి పరీక్షలు చేశారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో రైతులకు కార్డులు జారీ చేశారు. 2019-20, 2023-24 వరకు భూసార పరీక్షల లక్ష్యాలు నిర్ణయించారు. కాని




ఒక్కటీ చేయకపోవడం గమనార్హం. అన్నదాతలకు పొలం వద్దకే భూసార పరీక్ష ఫలితాలు తెలపాలనే సంకల్పంతో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లాకు ఒకటి చొప్పున సంచార పరీక్ష వాహనాన్ని కేటాయించింది. ప్రత్యేకంగా నలుగురు సిబ్బందిని నియమించారు. భారీగా మట్టి నమూనాలు వచ్చేవి. వెనకబడిన వ్యవసాయ సబ్ డివిజన్లకు వాహనాన్ని పంపించి పరీక్షలు చేసి, ఫలితాలు అందజేసేవారు. ఈక్రమంలో నిర్వహణకు ఒక్క పైసా ఇవ్వలేదు. మూడేళ్ల నుంచి జిల్లా పరీక్షా కేంద్రం వద్దే అలంకారప్రాయంగా ఉంది. మట్టి నమూనా ఫలితాలు పొలం వద్దకే వస్తాయనుకున్న అన్నదాతల ఆశలను నీరుగార్చారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే భూసార పరీక్ష వాహనాన్ని వినియోగంలోకి తెచ్చి రైతులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అది ఫోన్ ట్యాపింగ్ కాదు.. మ్యాన్ ట్యాపింగ్

# కోటంరెడ్డికి మంత్రి కాకాణి కౌంటర్

నెల్లూరు: తన ఫోన్ ట్యాప్ చేశారంటూ ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయలేదని, న్యాయస్థానాలను ఎందుకు ఆశ్రయించలేదని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. అది ఫోన్ ట్యాపింగ్ కాదు.. మ్యాన్ ట్యాపింగ్ అని ఆక్షేపించారు. శ్రీధర్‌రెడ్డిని తెదేపా అధినేత చంద్రబాబు ట్యాప్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కోటంరెడ్డి చేసిన విమర్శల నేపథ్యంలో నెల్లూరులోని వైకాపా జిల్లా కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. 'శ్రీధర్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు. అది ఫోన్ ట్యాపింగ్ కాదు.. ఆడియో రికార్డే. కోటంరెడ్డి మాటలకు తెదేపా నేతలు వంతపాడుతున్నారు. అవమానం జరిగిందని భావిస్తే దానిపై మాట్లాడకుండా 2024 ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా ఉంటున్నట్లు ఆడియోక్లిప్‌లో ఎందుకు పేర్కొన్నారు. మనకు గౌరవం, గుర్తింపు వైఎస్ఆర్ కుటుంబంతోనే ప్రారంభమైంది. 2019 ఎన్నికల్లో జగన్‌ను చూసి ప్రజలు ఓటేశారు. ఎమ్మెల్యే పదవి ఆయన పెట్టిన భిక్ష కాదా? కోటంరెడ్డి ఉన్న స్థితికి కారణం జగన్ కాదా? ఆయన ఆలోచించుకోవాలి. జగన్‌కు వీరవిధేయుడినని చెప్పుకొని ఇప్పుడు వేరే వాళ్లకు విధేయుడయ్యారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చిన్నచిన్న పొరపాట్లు జరిగినా జగన్ ఆయన్ను విశ్వసించారు. అందుకే అక్కడ వేరే వాళ్లకు అవకాశం ఇవ్వలేదు. నిజంగా శ్రీధర్‌రెడ్డిపై అనుమానముంటే నియోజకవర్గంలో సంపూర్ణంగా బాధ్యతలు అప్పగించేవారా? నిన్నటి వరకు ఆయన ఏది చెబితే అక్కడ



అది జరిగేది.. అనుమానం ఉంటే అలా జరుగుతుందా? పార్టీ జీవనదిలాంటిది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు వైకాపా నుంచి వెళ్లిపోయినా ఏమాత్రం తొణకకుండా పోరాడిన నేత జగన్. అలాంటి వ్యక్తికి ఒకరో ఇద్దరో పార్టీ నుంచి వెళ్లినంత మాత్రాన నష్టం లేదు. కోటంరెడ్డి నిర్ణయం ఆత్మహత్యా సదృశం. చంద్రబాబు ఉచ్చులో పడి జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంతో ఏమాత్రం సంబంధం లేని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై విమర్శలు సరికాదు. ఇప్పుడు నూటికి 90 శాతం మంది కోటంరెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు"అని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.

### అధికార పార్టీ ఎమ్మెల్యే ఫోన్ ట్యాపింగ్..

# ఆషామాషీగా జరగదు: కోటంరెడ్డి

నెల్లూరు: అనుమానించిన చోట ఉండకూడదని భావించి నీతిగా, నిజాయతీగా తన అధికారాన్ని వదులుకున్నానని వైకాపా తిరుగుబాటు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆఖరి దాకా ఉండి నామినేషన్లకు ముందు రోజు మోసం చేస్తే తప్పని.. కానీ తాను అలా చేయలేదన్నారు. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ కోటంరెడ్డి చేసిన ఆరోపణలపై వైకాపా నేతలు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోటంరెడ్డి మళ్లీ మీడియా ముందుకు వచ్చారు. నెల్లూరులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. "అధికార పార్టీకి దూరం అవుతున్నానంటే ఎన్ని ఇబ్బందులు వస్తాయో నాకు తెలుసు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని కాదు. విద్యార్థి నేతగా మొదలు 35 ఏళ్లుగా జిల్లా రాజకీయాల్లో ఉన్నవాడిని. నా మనసు విరిగింది. ప్రాణాతిప్రాణంగా ఆరాధించిన జగన్ ప్రభుత్వంలో నా ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని ఆధారాలు చూపించి బయటకు వచ్చా. ఆఖరిదాకా ఉండి మోసం చేయలేదు. నెల ముందు వరకు నాకు ఎలాంటి ఆలోచనలు లేవు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారం దొరికాక దూరం జరిగా. దాదాపు 10 మంది మంత్రులు, రీజినల్ కోఆర్డినేటర్లు, సలహాదారులు నాపై ఎలా



మాట్లాడారో అందరికీ తెలుసు. ఆ తర్వాత సమాధానం చెప్పాలనే ఉద్దేశంతోనే నా వద్ద ఉన్న ఆధారం బయటపెట్టా. ట్యాపింగ్‌పై విచారణ జరపండి అని కోరా. అధికార పార్టీ ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వమే కేంద్ర హోంశాఖకు లేఖ రాసి ఉంటే పారదర్శకత ప్రజలకు అర్థమయ్యేది.. ప్రజలు ఆమోదించేవారు. అధికార పార్టీ ఎమ్మెల్యేపై ఫోన్ ట్యాపింగ్ ఆషామాషీగా జరగదు. ట్యాపింగ్ అధికారుల పనికాదు.. ప్రభుత్వ పెద్దల పనే. సమస్యను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులు, సలహాదారులు నాపై మూకుమ్మడి దాడి చేయడం దారుణం. నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ వ్యాఖ్యలు బాధించాయి. నా బిడ్డలు ఏం చేశారు.. వారిపై విమర్శలెందుకు?డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నాను. ఆరోజు చంద్రబాబును కలిశానన్నది అస త్యం. తప్పుడు ఆరోపణలతో సజ్జలఆడియోలు వదులుతున్నారు. కోటంరెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమని లీకులు ఇస్తున్నారు. అమెరికా అధ్యక్షుడికి సలహాదారుగా ఉండే పరిజ్ఞానం సజ్జలకు ఉంది. థియేటర్ యజమానులనుంచి నెలకు రూ.2లక్షలు వసూలు చేస్తున్నానన్నది విష ప్రచారమే. నన్ను ఏ నిమిషమైనా అరెస్టు చేసుకోండి. శాశ్వతంగా జైల్లో పెట్టండి. కేసులు పెట్టి మీరు అలసిపోవాలే తప్ప.. నా గొంతు ఆగే ప్రశ్నే లేదు.నా గొంతు ఆగాలంటే ఒక్కటే పరిష్కారం.. ఎన్‌కౌంటర్ చేయి ంచండి. అప్పుడే నా గొంతు ఆగుతుంది. ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో ఎన్నికల వేళ తెలుస్తుంది " అని కోటంరెడ్డి అన్నారు.

# గాలేరు-నగరి'పై తెలంగాణ అభ్యంతరం

హైదరాబాద్: గాలేరు-నగరి సుజల స్రవంతి, తెలుగు గంగ ప్రాజెక్టులపై అనుమతులు లేకుండానే ఏపీ ప్రభుత్వం పనులు చేపడుతోందని, వాటిని నిలువరించాలని తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) సి.మురళీధర్ కృష్ణా బోర్డును కోరారు. ఈ మేరకు ఆయన బోర్డు ఛైర్మన్‌కు తాజాగా రెండు లేఖలు రాశారు. గత నెల 23వ తేదీన ఈ పనులకు ఏపీ సర్కారు టెండర్లు కూడా పిలిచిందని పేర్కొంటూ..మరింత ముందుకు వెళ్లకుండా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేఖల్లోని ముఖ్యాంశాలిలా.. 'గాలేరు-నగరి సుజల స్రవంతి ప్యాకేజీ-2లో భాగంగా ప్రధాన కాలువ మట్టి పనులతోపాటు వామికొండ సాగర్ జలాశయం, సర్వేపల్లి... నరెడ్డి శివరామిరెడ్డి (సర్వరాయ సాగర్) జలాశయాల కట్టలను బలోపేతం చేసే పనులు, కాలువల నిర్మాణం సహా డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. రూ.130 కోట్ల మేరకు నిధులు కేటాయించింది. ఎస్.ఆర్.ఎం.సి క్రాస్ రెగ్యులేటర్, బనకచర్ల, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ల ద్వారా 34 టీఎంసీలు తీసుకునేందుకే ఏపీకి అనుమతి ఉంది. వాటిలో 19 టీఎంసీలు ఎస్.ఆర్.ఎం.సి, 15 టీఎంసీలు చెన్నై నగర తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంది. కృష్ణా బేసిన్ పరిధిలోని ప్రాజెక్టులకు మాత్రమే నీటిని వినియోగించుకోవాలని కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ (కేడబ్ల్యూడీటీ-1) సూచించింది. ఏపీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. పోతిరెడ్డిపాడు ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని మాత్రమే తరలించాల్సి ఉండగా, దాని సామర్థ్యాన్ని 2006లో 44 వేల క్యూసెక్కులకు విస్తరించారు. ఆ తరువాత 88 వేల క్యూసెక్కులకు విస్తరించే పనులు చేపట్టారు. బనకచర్ల వద్ద గాలేరు-నగరికి 22 వేల క్యూసెక్కులు తరలించేందుకు వీలుగా అదనపు రెగ్యులేటర్ నిర్మించారు. కేడబ్ల్యూడీటీ-2 ముందు సెక్షన్ 89 నిబంధనల ప్రకారం గాలేరు-నగరి ప్రాజెక్టుకు నీళ్లు కావాలని ఏపీ అప్పీలు చేసుకోలేదు. అయినా మరోమారు ఆ రాష్ట్రం ఈ ప్రాజెక్టు కింద విస్తరణ పనులకు టెండర్లు పిలిచింది. ఈ దశలోనే వాటిని నిలిపివేసేలా చర్యలు చేపట్టండి. తెలుగు గంగ ప్రాజెక్టు ప్రధాన కాలువపై రెండు ఎత్తిపోతల నిర్మాణాలను ఏపీ చేపడుతోంది. ప్రధాన కాలువ 120.95 కిలోమీటరు వద్ద ఎత్తిపోతలు నిర్మించి మైదుకూరు మండలంలోని ముదిరెడ్డిపల్లి చెరువు నింపేందుకు వీలుగా 12.50 ఎంసీఎఫ్‌టీ నీటిని తరలించనున్నారు. అలాగే ప్రధాన కాలువపై 120.92 కిలోమీటర్ల వద్ద ఎత్తిపోతలు నిర్మించి తిప్పిరెడ్డిపల్లి చెరువు (గోడేరు చెరువు) నింపనున్నారు. ఈ పనులన్నీ రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధం. ఏపీ చేపడుతున్న ఈ విస్తరణ పనులతో తెలంగాణలోని కృష్ణా పరీవాహకంలో ఉన్న ఆయకట్టుకు, కరవు, ఫ్లోరైడ్ ప్రాంతాలకు, హైదరాబాద్ నగర తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా ఏపీ చేపడుతున్న అదనపు పనులను వెంటనే నిలిపివేసేలా కృష్ణా బోర్డు చర్యలు తీసుకోవాలి' అని ఈఎన్సీ లేఖలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న అనుమతులులేని పలు ప్రాజెక్టులను ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన పథకంలో (పీఎంకేఎస్‌వై) చేర్చే అంశాన్ని కేంద్రం పరిశీలనలోకి తీసుకోవడం సరైన చర్య కాదని తెలంగాణ పేర్కొంది.



ఈ ప్రాజెక్టులపై ఈ నెల 6వ తేదీన నీతి అయోగ్ సమావేశం నిర్వహిస్తుండటం ఆమోదనీయం కాదంటూ ఈఎన్సీ సి.మురళీధర్ నీతి అయోగ్ ఉపాధ్యక్షుడికి తాజాగా లేఖ రాశారు. కృష్ణా పరీవాహకంలో శ్రీశైలం జలాశయం నుంచి నీటిని తరలించే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గోదావరి పరీవాహకంలో గోదావరి-పెన్నా అనుసంధాన ప్రాజెక్టు, పోలవరం దిగువన గోదావరి ఎడమ గట్టు నుంచి నీటిని తరలించేందుకు చేపడుతున్న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని లేఖలో గుర్తుచేశారు. మిగులు జలాల ఆధారంగా ఈ ప్రాజెక్టులను చేపడుతున్నట్టు ఏపీ సర్కారు చెబుతున్నప్పటికీ, మున్ముందు హక్కులు కోరే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని పరిశీలనలోకి తీసుకోవాల్సిన అవసరమేలేదన్నారు.

## బిటి రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

ఆస్పరి:మండలంలోని హలిగేరి గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు గుంతలు పడి వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, బాలకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో హాలిగేరి రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామానికి వెళ్లే రోడ్లు మాత్రం మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి ఆదోని, పత్తికొండ రోడ్డు నుంచి గ్రామంలోకి బిటి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. హామీ మాటలకే పరిమతమైందని విమర్శించారు.

# పోడు భూములకు పట్టాలొస్తున్నాయ్..



ఆదిలాబాద్, : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అటవీ భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు త్వరలో పట్టాలు అందనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. మూ డు రోజుల కిందట గిరిజ న సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎస్ శాంతికు మారి ఇటీవల కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజన, ఇతర రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేస్తు న్న గిరిజనులు, ఇతర రైతుల నుంచి గతేడాది నవంబరులో దరఖాస్తులు స్వీకరించారు. అటవీ హక్కు పత్రాల పంపిణీలో భాగంగా గ్రామాల్లో అటవీశాఖ బీట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు పర్యటించి ఫారెస్ట్ రైట్స్ కమిటీ సభ్యుల సమ క్షంలో దరఖాస్తులు ఎలా చేసుకోవాలనే విషయం లో అవగాహన కల్పించి, సంబంధిత పత్రాలతో క్లెయిమ్స్ తీసుకున్నారు. అటవీ హక్కు పత్రాల పంపిణీలో భాగంగా జిల్లాలవారీగా కమిటీలను ఏర్పాటు చేసి అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం జిల్లా కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా, జిల్లా ఉన్నతాధి కారులు అధికారిక సభ్యులుగా, ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులు గా ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 38 మండలాల్లో 248 పంచాయతీల్లోని 711 గ్రామాల్లో పోడు భూములను గిరిజనులు, ఇతర రైతులు సాగు చేస్తుండగా.. 66,004 మంది రైతులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు జిల్లాల్లో 2,27,129 ఎకరాల అటవీ భూములను సాగు చేస్తున్నట్లు దరఖాస్తుదారులు సూచించారు. ఉమ్మడి జిల్లాలో 33,885 మంది గిరిజన రైతులు 1,24,522 ఎకరాలు, 32,119 మంది ఇతర రైతులు 1,02,507 ఎకరాలకు గాను హక్కు పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 11,172 మంది గిరిజనులు 44,120 ఎకరాలకు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 13,177 మంది 51,859 ఎకరాల కు, నిర్మల్ జిల్లాలో 5,076 మంది 14,955 ఎకరాలకు, మంచిర్యాల జిల్లా లో 4,460 మంది రైతులు 13,587 ఎకరాల కోసం దరఖాస్తులు అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 7,172 మంది ఇతర రైతులు 28,472 ఎకరాలకు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 13,503 మంది రైతులు 44,267 ఎకరాలు, నిర్మల్ జిల్లాలో 3,590 మంది 10,037 ఎకరాలు, మంచిర్యాల జిల్లాలో 7,314 మంది రైతులు 19,8 30 ఎకరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గిరిజన, ఇతర రైతుల దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అటవీ భూములకు పట్టాల పంపిణీలో భాగంగా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సర్వేలో భాగంగా అటవీ, రె వెన్యూ, పంచాయతీ కార్యదర్శి, అటవీ హ క్కుల కమిటీ సభ్యులు, స్థానిక రైతులతో కలి సి గ్రామాల్లో పర్యటించారు. దరఖాస్తు చేసుకున్న వారు ఎంత భూమిని సాగు చేస్తున్నారు. విస్తీర్ణం, నాలుగు దిక్కుల ఏ రైతులు ఉన్నారనే విషయాలను తెలుసుకున్నారు. అటవీశాఖ అధికారులు సర్వేలో భాగం గా యాప్‌ను ఉపయోగించి భూమి చుట్టు కొలత, నమోదవుతుండగా విస్తీర్ణం తెలుసుకున్నారు. దరఖాస్తులో ఉన్న కోడ్ నంబరు, రైతు పేరు, నమోదు చేసి ఫొటో తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహించారు. నాకు నాలుగెకరాల పోడు వ్యవసాయ భూమి ఉంది. మా తాత తండ్రుల కాలం నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. ప్రధానంగా వర్షాధార పంటలైన పత్తి, కంది పండిస్తాం. దీనిపై వచ్చే డబ్బుల తోనే బతుకుతం. గత పాలకులు పట్టా లిస్తామని చెప్పి ఇవ్వలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పట్టాలిస్తామని ప్రకటించారు. దర్బార్‌లో కూడా మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి త్వరలో ఇస్తామని చెప్పారు. ఫలితంగా సర్కారు అందించే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అందుతాయి. సీఎం సారు చేయవట్టే మా దశాబ్దాల కల నెరవేరుతున్నది.

# లోపించిన భద్రత.. నిబంధనలకు పాతర



కరీంనగర్ :కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ప్రధానంగా వరద కాల్వ నిర్మాణ పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీది కన్సల్టెన్సీ, సంబంధిత ఏజెన్సీనే పర్యవేక్షణ చేస్తుందని అంటున్న నగరపాలిక ఇంజినీరింగ్ అధికారులు..కనీసం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన వారే కరవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనులు జరుగుతున్న చోట స్థానికులకు అవగాహన కల్పించకపోవడం, ప్రమాదాలు జరిగితే బాధ్యుల ఎవరనే విషయాన్ని గుర్తించడం లేదు. ఇదే తరహాలో తిరుమల్‌నగర్‌లో కార్మికులు వరద కాల్వ పనులు చేస్తుండగా బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి గోడ కూలి ఓ కార్మికుడు చనిపోవడం ఆ ప్రాంతవాసులను కలచి వేసింది. ఎలాంటి భద్రత చర్యలు తీసుకోవడంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. గణేశ్‌నగర్ బైపాసు, హనుమాన్‌నగర్‌లో ప్రధాన వరద కాల్వ నిర్మాణ పనులకు డిసెంబరు 26న ఎడాపెడా తవ్వడంతో ఓ అపార్టుమెంట్ దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు కుప్పకూలాయి. రాత్రిపూట కావడంతో అటు రాకపోకలు సాగించలేదు. లేదంటే భారీ ప్రమాదం జరిగేది. వరదకాల్వ నిర్మాణ పనులను స్మార్ట్‌సిటీలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ పనులు ప్రారంభించిన సదరు ఏజెన్సీ పాత కాల్వల గుండా తవ్వడం ప్రారంభించారు. ఇంటి గోడలకు అనుకొని తవ్వుతుం డటంతో పునాదులు కూడా కదులుతున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. లోతుగా తవ్వుతుండటంతో ఇంటి పునాదులు ఆ మేరకు ఎలా ఉ ంటాయని ప్రశ్నిస్తున్నారు. మట్టి కూలి ప్రమాదకరంగా మారుతున్నాయని ఆగ్రహిస్తున్నారు. తిరుమల్‌నగర్‌లో ఇదే పరిస్థితి ఉండగా గణేశ్‌నగర్ బైపాసు రోడ్డులో కూడా అలాగే తవ్వారు. ఎడాపెడా తవ్వుతుండగా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించడం లేదు.

ఒకటెండ్రు చోట్ల త్వరతిగతిన చేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో సాలక అల్లి వదిలేస్తున్నారు. రాకపోకలు సాగించడం కూడా గగనంగా మారుతోంది. ప్రస్తుతం తిరు మల్‌నగర్, గణేశ్‌నగర్ బైపాసు రహదారి, కట్టరాంపూర్ రోడ్డు, కోతిరాంపూర్ ప్రధాన రహదారి, రాజా థియేటర్ వైపు, పాసుపోర్టు కార్యాలయం వైపు రోడ్లు, డ్రైనేజీల పనులు సాగుతున్నా యి. గణేశ్‌నగర్ బైపాసు, తిరుమల్‌న గర్ చుట్టూ పనులు చేస్తుండగా రాకపోకలు సాగించే ప్రజలు నానావస్థలు పడుతున్నారు.

# ఆధునిక హంగులు.. సాంకేతిక బోధన




ఆదిలాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం కింద జిల్లా నుంచి 29 పాఠశాలలు ఎంపికయ్యాయి. తొలుత మండలానికి రెండు బడులకు చోటు దక్కుతుందని భావించారు. కానీ ప్రమాణాల మేరకు లేకపోవడంతో గాదిగూడ, మావల మండలాలను చివరి నిమిషంలో జాబితా నుంచి తప్పించారు. మరికొన్ని మండలాల్లో ఒకటే ఎంపికవడంతో తొలి విడతలో జిల్లా కోటాలో ఏడింటికి స్థానం లభించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారు బడులపై ప్రత్యేక దృష్టి సారించడంతో వాటి రూపురేఖలు మారనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు మన బడి' కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తుండగా.. మరిన్ని ఆధునిక హంగులు సమకూరేలా కేంద్రం పీఎంశ్రీ పథకం అమలుకు కార్యాచరణ ప్రారంభించింది. యుడైస్ ప్లస్ ప్రోగ్రాంలో నమోదైన సమాచారం ఆధారంగా పథక ఎంపిక కోసం బెంచ్‌మార్క్ స్కూల్స్ పేరిట రాష్ట్ర అధికారులు తొలుత 112 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అక్కడి హెచ్‌ఎంలు 60 రకాల ప్రశ్నావళిని పూరించి ఫొటోలను, పంచాయ తీ, పాఠశాల తీర్మాన ప్రతులను నిర్ణీత ప్రొఫార్మాలో పీఎంశ్రీ పోర్టల్‌లో పొందుపర్చారు. ఆయా సౌకర్యాలను బట్టి మార్కులు కేటాయించారు. క్షేత్రస్థాయిలో ఆ సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లాలో బెంచ్‌మార్కు పాఠశాలలను ఎంఈవోలు, పీజీహెచ్‌ఎంల నేతృత్వంలోని బృందాలు మండల స్థాయిలో సందర్శించారు. గ్రామీణ ప్రాంతంలో 60 శాతానికి పైగా వచ్చిన మార్కులను, అర్బన్‌లో 70 శాతానికి పైగా వచ్చిన మార్కులను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయిలో తొలుత 67 పాఠశాలలను ఎంపిక చేసినా.. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో 64 మాత్రమే ఆన్‌లైన్‌లో పొందుపర్చిన వివరాలు సరిపోలినట్లు తేల్చారు. అదే సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు నివేదిస్తే.. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా 29 బడులు మాత్రమే ఎంపికవడం గమనార్హం. పీఎంశ్రీ కింద రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, కనీస వసతులు ఉండటం కలిసొచ్చింది. ప్రధానంగా విద్యార్థులు సరిపడా లేని పాఠశాలలను, సరైన సదుపాయాలు లేని వాటిని పరిగణన లోకి తీసుకోలేదు. ఎంపికైన వాటిలో 15 ప్రాథమిక, ప్రాథమికోన్నత, మరో 14 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఒక్కోదానికి రూ.2 కోట్ల మేర నిధులు విడుదల కానుండటంతో ఆయా బడులకు మహర్దశ రానుంది. ఆదిలాబాద్ అర్బన్, గ్రామీణం, బజార్‌హత్నూర్, బేల, భీంపూర్, బోథ్, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, నేరడిగొండ, తలమడుగు, తాంసి, ఉట్నూరు మండలాల్లో రెండు చొప్పున, జైనథ్, నార్నూర్, సిరికొండ మండలాల్లో ఒకటి చొప్పున 29 పాఠశాలలు ఉన్నాయి.గాదిగూడ, మావల మండలాల్లో ఏ ఒక్క పాఠశాలకు స్థానం లభించలేదు.

# ఆర్టీసీ బస్టాండులో పార్కింగ్ బాదుడు



కరీంనగర్ :కరీంనగర్ బస్టాండ్‌లో నిత్యం వందలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తమ వాహనాలను ప్రయాణ ప్రాంగణ ఆవరణలోని సైకిల్ స్టాండ్‌లో పార్కింగ్ చేస్తుంటారు. దీనిని ఆసరా చేసుకున్న స్టాండ్ నిర్వాహకులు ఇష్టారీతిలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రయాణికులను డ్రాపింగ్, పికప్ చేసుకోవడానికి వాహనాల్లో వచ్చిన వారు ఉచితంగా పార్కింగ్ చేసే అవకాశముంది. నిర్వాహకులు మాత్రం వారి నుంచీ రుసుం వసూలు చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో రెండు పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. సైకిల్‌స్టాండ్‌-1 నాలుగేళ్ల కాలపరిమితితో నెలకు రూ.2,64,100(జీఎస్టీ, నిర్వహణ ఛార్జీలు అదనం), సైకిల్ స్టాండ్‌-2కు నెలకు రూ.2,06,850 (జీఎస్టీ, నిర్వహణ ఛార్జీలు అదనం) గుత్తేదారులు ఆర్టీసీకి చెల్లిస్తున్నారు. వాహనానికి గంటకు ఎంత ఛార్జీ వసూలు చేయాలనేది టెండర్ సమ యంలో నమోదు చేస్తారు. నిర్దేశించిన సమయాన్ని బట్టి వసూలు చేయాలి. కానీ వారు ఇష్టారాజ్యం వసూలు చేస్తున్నారు. పార్కింగ్ స్థలాల వద్ద నిర్దేశిత రుసుంల పట్టిక, సమయంతో కూడిన నామఫలకాలు ఏర్పాటు చేయలేదు. నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. వారు ఇచ్చే రసీదులో వాహనం దెబ్బతిన్నా, విలువైన వస్తువులు పోయినా సం బంధం లేదని ముద్రించడం గమనార్హం. పార్కింగ్ ప్రదేశాలు కాకుండా బస్టాండ్ ఆవరణలో ఖాళీ ప్రదేశం ఉంది. ఎవరైన బంధువులను, కుటుంబ సభ్యులను పికప్, డ్రాపింగ్ చేయడానికి వచ్చిన వారి వాహనాలు ఇక్కడ ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు. అలా వచ్చి పది నిమిషాలు నిలిపిన కార్ల నుంచి కూడా రూ.100 వసూలు చేస్తున్నారు. ఓ గుత్తేదారు ఇక్కడ ప్రత్యేకంగా ఓ వ్యక్తిని పెట్టి పార్కింగ్ స్థలానికి వెళ్లాలని సూచిస్తున్నట్లు వాహనదారులు తెలిపారు. వారు చెప్పినట్లుగా వినకపోతే టైర్ల నుంచి గాలి, ప్లగ్‌లు తీస్తున్నారు. కొందరు తమ వాహనాలను పార్కింగ్ స్థలంలో కాకుండా ఖాళీ ప్రదేశంలో ఉదయం పార్కింగ్ చేసి బస్సుల్లో వెళ్లి సాయం త్రం తీసుకెళ్తున్నారని, నిబంధనల ప్రకారం అంత సమయం అక్కడ వాహనాలను నిలపరాదని అధికారులు అంటున్నారు. కరీంనగర్ బస్టాండ్ పర్యవేక్షణ అంతా కరీంనగర్‌-1 డిపో పరిధిలోకి వస్తుంది. దుకాణాలు, సైకిల్ స్టాండ్ ఇలా మొత్తం చూడాల్సిన బాధ్యత ఆ డిపో అధికారులది. వీరికి తోడు ఇక్కడే ఈడీ, ఆర్‌ఎం, డిప్యూటీ ఆర్‌ఎం కార్యాలయాలు కూడా ఉన్నాయి. అయినా దీనిని అడ్డుకోవడంలేదు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



చేవెళ్ల, : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని మల్లారెడ్డిగూడ, గొల్లగూడ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అదేవిధంగా మల్లారెడ్డిగూడలో రూ.3లక్షల 75వేలతో, ఎర్రోని కోటాల గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కొత్త గ్రామ పంచాయతీలు నిర్మించేందుకు రూ.20లక్షల చొప్పున మంజూరు చేశారని చెప్పారు. చేవెళ్ల మండలంలో కొత్తగా 8 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, జడ్పీటీసీ ఎం.మాలతి, సర్పంచ్‌లు ఎం.మోహన్‌రెడ్డి, రాంచంద్రయ్య, వైఎస్ ఎంపీపీ శివప్రసాద్, ఎంపీటీసీలు రవీందర్, మాధవి, ఉపసర్పంచ్ రాధ, ఎంపీడీవో రాజ్‌కుమార్, పీఆర్‌డీఈ జగన్‌రెడ్డి, ఏఈలు అనూష, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ చైర్మన్ వెంకట్‌రంగారెడ్డి, వైఎస్ చైర్మన్ బి.నర్సింలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఎర్ర మల్లేశ్, డైరెక్టర్లు కృష్ణ, నాగర్జున్‌రెడ్డి, పాయాజ్, వేంకటేశ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మన ఊరి-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మండలంలోని మహరాజ్‌పేట్‌లోమన ఊరి-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రారంభించారు.

# పక్షులు కిలకిల.. వన్యప్రాణుల కళకళ



చెన్నూరు :వన్యప్రాణుల ఉరుకులు, పరుగుల సవ్వడితో ప్రాణహిత కృష్ణజింకల అభయారణ్యం కళకళలాడుతోంది. గతంలో తాగునీరు, ఆహారం కొరతతో పాటు వేటగాళ్లతో ఉండే ముప్పుతో ప్రాణభయంతో విలవిలలాడే మూగ జీవాలు ప్రస్తుతం వాటి ఆవాసాల్లో స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. అడుగడుగునా రక్షణ, ఆహారం, వసతి తదితర సౌకర్యాలు మెరుగు పడటంతో వాటి వృద్ధి గణనీయం గా పెరుగుతోంది. జిల్లా సరిహద్దులో మణిహారంగా గోదావరి, ప్రాణహిత నదుల పరివాహకంగా ఉన్న ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యం వన్యప్రాణి ప్రేమికులకు కనువిందు చేస్తోంది. వన్యప్రాణుల రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి కంపా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతుండటంతో వాటి సంతతి క్రమేపీ పెరుగుతోంది. చెన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి అటవీ రేంజీల్లో శాకాహార జంతువుల కోసం ప్రత్యేకంగా గడ్డిక్షేత్రాలను అభివృద్ధి చేసి ఆహారం కొరత తీరుస్తున్నారు. మరోవైపు సహజ సిద్ధంగా ఉన్న కుంటలతో పాటు ప్రత్యేకంగా మరికొన్ని నూతనంగా నిర్మించి 24 గంటల పాటు నీరు అందుబాటులో ఉంచుతుండటంతో వన్యప్రాణులకు దాహార్తి తీరుతోంది. మహారాష్ట్ర తాడోబా అడవుల నుంచి కాగజ్‌నగర్ మీదుగా మరోవైపు గడ్చిరోలి జిల్లా సిరొంచా అటవీ డివిజన్ నుంచి పులులు రాకపోకలు సాగిస్తూ ఇక్కడ ఆవాసాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. వన్యప్రాణులు అటవీ ప్రాంతం దాటి బయటికి రాకుండా రక్షణ కవచాలు ఏర్పాటు చేయడంతో పాటు అనేక చోట్ల సీసీకెమెరాలు ఏర్పాటు చేసి అధికారులు అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. చెన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని అడవుల్లో పులుల సంచారం పెరగడంతో వాటికి రక్షణ కల్పించడమే కాకుండా శాకాహార జంతువుల పెంపుతో ఆహారం కొరత తీర్చేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా సరిహద్దులోని సుమారు 13,600 హెక్టార్ల పరిధిలో ప్రాణహిత కృష్ణజింకల అభయారణ్యం విస్తరించి ఉంది. ఇందులో పలు రకాల మాంసాహార జంతువులతో పాటు శాకాహార జంతువులు ఉన్నాయి. కృష్ణజింకలు, చుక్కల దుప్పులు, కొండగొర్రెలు, కుందేళ్లు, సాంబర్లు, మనుబోతులు, కనుజులు, నెమళ్లు, అటవీపందులు తదితర మాంసాహార, శాకాహార జంతువులతో అభయారణ్యం తొణికిసలాడుతోంది.

# ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది..!



జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయినప్పుడు అనుకూలంగా మార్చుకోడానికి ధైర్యంగా ముందుకు అడుగు వేయాలి. ప్రార్థన చేసింది అదే. బాల్యం నుంచి బొల్లి సమస్యతో బాధపడుతూ ముఖాన్ని కొన్నేళ్లపాటు ముసుగులో దాచుకుంది. ఆత్మవిశ్వాసంతో తీసుకున్న నిర్ణయంతో మచ్చలున్న ముఖానికే మెరుగులు దిద్దుకుంది. హేళన చేసిన వారి నోటికి తాళం వేసి మనుసుకు అయిన గాయాలను తొలగించుకుంటోంది. ఒకప్పుడు సన్నగా, నాజుగ్గా, అందంగా ఉన్న వాళ్లు, ఏ లోపం లేని వాళ్లే మోడలింగ్ రంగానికి వచ్చే వారు. కాని గత కొంత కాలం నుంచి ఈ రంగంలో కూడా మార్పులు వస్తున్నాయి. యాసిడ్ దాడి బాధితులు, లింగవివక్ష గురయిన వాళ్లు, బిడ్డతల్లులు కూడా ఈ రంగంలో పాల్గొని తమ ఆత్మవిశ్వాసాన్ని నిరూపించుకుంటు న్నారు. వాళ్లలో బెంగుళూరుకు చెందిన ప్రార్థన కూడా చేరారు. తన ముఖం మొత్తం బొల్లి మచ్చలు. అయినా బాధపడకుండా ఆ మచ్చలతోనే తనదైన స్టైల్‌లో తన ముఖాన్ని తీర్చిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నారు. 'నాకు పదకొండేళ్ల వయస్సులో ముఖానికి అక్కడక్కడ తెల్లని మచ్చలు వచ్చాయి. మొదట వాటిని పెద్దగా పట్టించుకోలేదు. రోజురోజూకి వాటి పరిమాణం పెరుగుతూ వచ్చింది.
లడెర్మటాలజిస్టు దగ్గరకు వెళ్లాం. 'ఇది పిల్లల్లో చాలా సాధారణమైన అంశమని, నులిపురుగల వల్లే ఇలా వచ్చి ఉండొచ్చు' అని, మందులు ఇచ్చారు. వాటిని ఎన్ని రోజులు మింగినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి మరింత తీవ్రం అయింది. మచ్చలు పెద్దవి అయ్యి, నా ముఖాన్ని నేనే చూసుకోలేకపోయాను. ఆ మచ్చలు తగ్గాలని ఇతర చికిత్సలు కూడా తీసుకున్నాను. అయినా తగ్గలేదు.
దాంతో క్లాసులో తోటి పిల్లలు నావైపు విచిత్రంగా చూడసాగారు. ఆ మచ్చలు కనబడకుండా మందపాటి మేకప్ వేసుకుని కొన్ని నెలలు స్కూలుకు వెళ్లాను. ఎన్ని రోజులైనా మచ్చలు తగ్గకపోవడంతో మరొక చర్మవ్యాధి నిపుణుని సంప్రదించాం. వారు చర్మ పరీక్షలు చేసి, బొల్లి (ల్యూకోడెర్మా) వ్యాధి అని నిర్ధారించారు. చర్మానికి ప్రమాదం కలిగించే మేకప్ వేయొద్దని చెప్పి, ట్యాబ్లెట్లు ఇచ్చారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఆ మందులు వాడాను.
**పెళ్లి అవ్వడం కష్టమన్నారు...** రోజూ వారీ పనుల కోసం దుకాణానికి, బజారుకు, స్కూలుకు వెళ్లినప్పుడు నా ముఖాన్ని స్కార్ఫ్‌తో కప్పుకుని వెళ్లాను. దానికి స్కూలు యాజమాన్యం ఒప్పుకోలేదు. అమ్మనాన్నలు సంతకం చేసి ఇచ్చిన లెటర్ ఆధారంగా నన్ను స్కూల్లో స్కార్ఫ్‌తో అనుమతించారు. భయంభయంగానే స్కూల్‌డేస్ గడిచాయి. తెలియని వాళ్లు, స్నేహితులు, ఉపాధ్యాయులు, టీచర్లు, బంధువులు అందరూ నన్ను వింతగా చూసేవారు. స్కూల్లో నన్ను 'ముసుగు అమ్మాయి' అని పిలిచేవారు. నా ముఖానికి ఏం అయ్యిందో చూపించాలని అడుగుతుండేవారు. ఒక్కోసారి స్కార్ఫ్ తీసి మరీ చూసేవారు. జాలిగా చూసేవారు. భవిష్యత్తులో పెళ్లి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రారని ఆట పట్టించేవారు. అప్పుడు నా మనుసు ఎంతో వేదనకు గురయ్యేది. నాలో నేను కుమిలిపోయాను. మా అమ్మనాన్నలు కూడా నన్ను చూసి చాలా బాధపడ్డారు. కాని వారు ధైర్యం తెచ్చుకుని నన్ను మంచిగా చదవమని ప్రోత్సహించేవారు.

# సకాలంలో పౌష్టికాహారం అందించాలి




ఎదులాపురం, : లబ్ధిదారులకు సకాలంలో పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వివిధ శాఖల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించేలా సంక్షేమ అధికారులు చొరవ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో కిరణ్ కుమార్, డీఆర్డీవో కిషన్, ఆర్డీవో రమేశ్ రాథోడ్, డీడబ్ల్యూవోలు మిల్కా, కృష్ణవేణి, రాజలింగం, జిల్లా పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ సంధ్యారాణి, భీంపూర్ జడ్పీటీసీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**